# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
సోమవారం
07-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 213
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, సోమవారం, తిథి : సప్తమి ఉ.05.20 వరకు, నక్షత్రం: అశ్విని, తె :01.43 వరకు, వర్జ్యం: ఉ.10.58-12.35 వరకు, దుర్ముహూర్తం: మ.03.19-04.10 వరకు, రాహుకాలం: ఉ.07.36-09.11 వరకు



## రైల్వే స్టేషన్లకు కొత్త హంగులు

ఎయిర్‌పోర్టులను తలదన్నేలా రైల్వేస్టేషన్లు..

ఏపీలో 18, తెలంగాణలో 21..

శంకుస్థాపన చేసిన ప్రధాని

ప్రపంచ దేశాల దృష్టి మొత్తం భారతదేశం వైపే

ప్రపంచస్థాయిలో భారత ప్రతిష్ట పెరిగింది

ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 :** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని పలు రైల్వేస్టేషన్ల పునర్నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. మొత్తం 508 రేల్వే స్టేషన్లను రూ.24,470కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు తెలిపారు ప్రధాని. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా పునర్నిర్మించనున్న 1309 రైల్వేస్టేషన్ల పనులకు ఆదివారం ప్రధానమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేయగా ..మిగతా 2లో

## డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ మహమ్మారి ఒప్పందం

హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

World Health Organization

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 :** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కోవిడ్ 19 మహమ్మారి ఎదుర్కొన్న తీరులో విఫలమైన నేపథ్యంలో రాబోయే మహమ్మారి పట్ల మరింత సమర్థవంతంగా ఎదుర్కోవాలని భావిస్తూ, తనకు అధికారాలు కావాలని కోరుతోంది.

ప్రపంచ దేశాలను నిర్దేశించడానికి తనకు అధికారాలు పెంచడానికి అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనలు (ఐహెచ్‌ఆర్), ప్రపంచ మహమ్మారి ఒప్పందం హెచ్‌ఈఆర్పీ గురించి తన సభ్య దేశాలతో చర్చల ప్రక్రియను ప్రారంభించింది. ఈ మూడు దారుల ద్వారా తన అధికారాలరను ..మిగతా 2లో



# మూగబోయిన ఉద్యమగళం

ప్రజాగాయకుడు గద్దర్

## కన్నుమూత

ప్రజాయుద్ధనౌక ఆగిపోయింది

పాటలతో ప్రజాగాయకుడిగా గుర్తింపు పొందిన గద్దర్

ప్రజాయుద్ధనౌకగా పేరు తెచ్చుకున్న గాయకుడు

నేడు అల్వాల్‌లో గద్దర్ అంత్యక్రియలు

పొడుస్తున్న పొద్దంటూ.. ఉద్యమించిన విప్లవ కవి గద్దర్

ప్రజా పాట ఆగిపోయింది.. ప్రజా 'యుద్ధనౌక' అలసిపోయింది. ఇక సెలవు అంటూ దిగికేగింది. తెలంగాణ రాష్ట్రం సాధనలో కీలక పాత్ర పోషించిన గద్దర్ ఇక లేరు. ఆదివారం ఆయన తుదిశ్వాస విడిచారు. అపోలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గుండె సంబంధిత అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చేరిన గద్దర్.. గత నెల 31 తేదీన ప్రజలకు ఒక లేఖ రాశారు. తాను త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలోకి వస్తానంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. కానీ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పుడు అదే ప్రజల్ని తీవ్రంగా బాధిస్తోంది. తిరిగి వస్తావని మాట ఇచ్చావు కదా.. గద్దర్ అన్నా.. మరి ఇదేంటి అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

పూర్తి వివరాలు 2 లో..

### మహాబోధి పాఠశాలలోనే ప్రజాగాయకుడు గద్దర్ అంత్యక్రియలు

ప్రజాగాయకుడు గద్దర్ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఎల్బీ స్టేడియానికి తరలించారు. పలువురు రాజకీయ నాయకులు, ఉద్యమ సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు, కళాకారులు.. గద్దర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సోమవారం ఉదయం వరకు ఆయన భౌతికకాయాన్ని ఎల్బీస్టేడియంలోనే ప్రజల సందర్శనార్థం ఉంచనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పేద విద్యార్థుల కోసం సికింద్రాబాద్ అల్వాల్లో మహాబోధి పాఠశాలను నెలకొల్పారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద విద్యార్థులకు విద్యనందించాలనే లక్ష్యంతో ఆయన ఈ పాఠశాలను ఏర్పాటు చేశారని సిబ్బంది తెలిపారు. గద్దర్ మరణ వార్త విని మహాబోధి సిబ్బంది భావోద్వేగానికి గురయ్యారు. గద్దర్‌కు అత్యంత ఇష్టమైన మహాబోధి పాఠశాల ప్రాంగణంలో అంత్యక్రియలు నిర్వహించాలని గద్దర్ కుటుంబ సభ్యులు నిర్ణయించారు. ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి సంబంధించిన ఏర్పాట్లను మేడ్చల్ డీసీపీ శబరీష్ పరిశీలించారు.



**నా పేరు విఠల్.. గద్దర్ నా పాట పేరు.. ఉద్యమ నేత చివరి లేఖ ఇదే..**



## చల్లారని ఉద్రిక్తతలు..

బలగాలను పెంచిన కేంద్రం

మనిపూర్ సర్కార్‌కు జలక్

బీరేన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న పార్టీ 2



## సముద్రంలో పడవలు బోల్తా..

30 మంది ఆచూకీ గల్లంతు 2



## పాకిస్తాన్‌లో ఘోర రైలు ప్రమాదం..

22 మంది మృతి.. 100 మందికి పైగా తీవ్రంగా గాయాలు 2

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా
సులువైన పని నమ్మకాన్ని
కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని
నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని
నమ్మకాన్ని కాపాడుకోవడం

శుభోదయం

# వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు, రేపు సీఎం పర్యటన



పోలీసు వలయంలో గొమ్ముగూడెం

పాసులుంటేనే అనుమతి

వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలన

**అమరావతి, ఆగస్టు 6 (మనం న్యూస్):** గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి జగన్ రెండు రోజులపాటు పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి అల్లూరి సీతారామరాజు జిల్లా(ఏఎస్ఆర్) కూనవరం మండలం కోతులగుట్టకు చేరుకుంటారు. అక్కడ సహాయక చర్యలపై అధికారులతో మాట్లాడిన అనంతరం కూనవరం బస్టాండ్ సెంటర్లో కూనవరం, వీఆఆర్‌పురం మండలాల వరద బాధితులతో సమావేశమవుతారు. అక్కడి నుంచి బయలుదేరి కుక్కునూరు మండలం గొమ్ముగూడెం చేరుకుంటారు. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలిస్తారు. అనంతరం వరద బాధిత కుటుంబాలతో సమావేశమవుతారు. అక్కడి నుంచి బయలుదేరి రాజమహేంద్రవరం చేరుకుని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. రాత్రి అక్కడే బస చేస్తారు. మంగళవారం ఉదయం 9:10 గంటలకు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల

# సైకో టైమ్ అయిపోయింది

జగన్ శనిలా దాపురించారని ధ్వజమెత్తారు

వైసీపీ రౌడీలకు నా ఉగ్రరూపం చూపిస్తా

మంత్రి అంబటికి ఓటమి భయం పట్టుకుంది : చంద్రబాబు



ప్రకాశం, ఆగస్టు 6 (మనం న్యూస్): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందులలో సైకో ఓడిపోతాడని, ఇది దేవుడు తిరగరాసిన స్క్రిప్ట్ అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు అన్నారు. సత్తెనపల్లిలో మంత్రి అంబటికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే గిద్దలూరుకు వద్దామనుకుంటున్నాడని విమర్శించారు. గిద్దలూరుకు అంబటి వస్తే తిరుగు టపాలో పంపాలని ప్రజలను కోరారు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం.. బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రానికి అన్నీ ఉన్నా జగన్ శనిలా దాపురించారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో వరి విస్తీర్ణం తగ్గిపోయిందని ఆక్షేపించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల్ని ఆదుకుని ఉంటే వరి విస్తీర్ణం తగ్గేది కాదన్నారు. తాను తిడుతున్నందునే ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు వరద బాధితుల పరామర్శకు బయలుదేరారని చంద్రబాబు ధ్వజమెత్తారు. చిత్ర విచిత్ర వేషాలతో మీ బిడ్డనంటూ అధికారం కోసం కాళ్లావేళ్లా పడేందుకు చూస్తారని ఎద్దేవా చేశారు. జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని విమర్శించారు. సైకో టైమ్ అయిపోయిందని.. విధ్వంసం చేసే టైమ్ కూడా అయిపోయిందని మండిపడ్డారు. పేదవాడి పక్షాన తాను ఉండి వారిని ధనవంతుల్ని చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు చూశాక వైసీపీకు ఎవరూ ఓటేయరని దుయ్యబట్టారు. సైతాన్ రాష్ట్రంలో లేకుండా బయటకు పంపిస్తేనే ప్రజల జీవితాలు మెరుగుపడతాయన్నారు. వైసీపీ రౌడీలకు ఇక తన ఉగ్రరూపం చూపిస్తానని చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీ రౌడీలు నేరుగా ..మిగతా 2లో

# రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి

ఆగస్టు 17 నుంచి సీపీఐ బస్సు యాత్ర

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అమరావతి, ఆగస్టు 6 (మనం న్యూస్):** రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి పేరుతో.. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు 26 జిల్లాల్లో సీపీఐ బస్సుయాత్ర చేపట్టనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ ఇక్కడున్నా, విశాఖలో ఉన్నా.. గుండు సున్నానే అని ఆరోపించారు. సీఎం జగన్ ఎవరితో మాట్లాడరని.. ఎవరినీ కలవరని రామకృష్ణ చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో సీఎం.. పరిపాలనను గాలికి వదిలేశాడని రామకృష్ణ అన్నారు. జగన్‌కు అభివృద్ధిపై దృష్టిలేదని.. అలాంటప్పుడు విశాఖలో ఉన్నా, తాడేపల్లిలో ఉన్నా, లేక సముద్రంలోని ఓడలో ఉన్నా ఒరిగేది, పోయేది, వచ్చేది ఏమి ఉండదని విమర్శలు చేశారాయన. సీపీఐ చేపట్టే ఈ బస్సుయాత్రలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కేంద్ర నాయకులు బినయ్ విశ్వం, అమరజిత్ కౌర్, కె.నారాయణ పాల్గొంటారని రామకృష్ణ తెలిపారు. ఈ యాత్ర ..మిగతా 2లో



# వచ్చే ఎన్నికల్లో వైసీపీ రాదు



మల్లవల్లి రైతులకు పరిహారం అందే వరకు జనసేన పోరాటం చేస్తుంది

రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు రావాలి.. యువతకు ఉద్యోగాలు రావాలి

2024లో రాష్ట్రంలో ప్రభుత్వం మారబోతోంది

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

అమరావతి, ఆగస్టు 6 (మనం న్యూస్): కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. అనంతరం వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. మల్లవల్లి రైతుల్లో ప్రతి ఒక్కరికీ పరిహారం అందే వరకు జనసేన అండగా ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా మల్లవల్లి రైతులకు టీడీపీ కూడా అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. టీడీపీ, బీజేపీ ఇక్కడ రైతులకు అండగా నిలవాలని కోరుతున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. రైతులకు కులాలు అంట గడితే టీడీపీ ఖండించాలని పవన్ అన్నారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. 2024లో రాష్ట్రంలో ప్రభుత్వం మారబోతోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రావటం లేదని పవన్ కళ్యాణ్ అన్నారు. పరిశ్రమల కోసం గత ప్రభుత్వం రైతుల నుంచి 1,400 ఎకరాలు తీసుకుందని చెప్పారు. మల్లవల్లిలోని 125 మంది రైతులకు నేటికీ పరిహారం అందలేదని తెలిపారు. భూమి ఏ ఒక్కరిదీ కాదని అన్నారు. రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు రావాలి, యువతకు ఉద్యోగాలు రావాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చెప్పారు.

**గద్దర్-పవన్ మధ్య ప్రత్యేక అనుబంధం..** 2

## కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి శంకుస్థాపన

కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ దాదాపు 43 కోట్ల రూపాయల వ్యయంతో రీ మోడలేషన్ చేయడం చాలా ఆనందం

కర్నూలు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్ 6



# చల్లారని ఉద్రిక్తతలు..

ఇంఫాల్, ఆగస్టు 6 : మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. అదనంగా 10 కంపెనీల బలగాలను ఆగమేఘాల మీద రాష్ట్రానికి పంపింది. ఆదివారం వేకువజామునాటికే వాళ్లంతా మణిపుర్‌ చేరుకున్నారు. అక్కడి నుంచి స్థానిక అధికారుల సూచన మేరకు వివిధ జిల్లాలకు వెళ్లారు. కేంద్రం పంపించిన బలగాల్లో సీఆర్పీఎఫ్‌, బీఎస్‌ఎఫ్‌, ఐటీబీపీ, ఎస్‌ఎస్బీ దళాలకు చెందిన వారున్నారు. శనివారం బిష్ణుపుర్‌ జిల్లాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే అవకాశాలుండటంతో కేంద్రం అదనపు బలగాలను రంగంలోకి దించింది.

అక్కడి హింసాత్మక పరిస్థితులు పెచ్చుమీరుతుండటంతో కేంద్ర రక్షణశాఖ, హోంశాఖ దాదాపు 40 వేల మంది ఆర్మీ, పారామిలటరీ దళాలతోపాటు కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సీఏపీఎఫ్‌) రాష్ట్రంలో మోహరించింది. దీంతో అక్కడక్కడా ఘర్షణలు తలెత్తినా.. హింస చోటు చేసుకోవడం తగ్గింది. తాజాగా ముగ్గురు మైతేయ్‌ వర్గానికి చెందిన వారిని కాల్చి చంపడంతో కేంద్రం మరోసారి భద్రతను కట్టుదిట్టం చేసింది. మరోవైపు కొన్ని మహిళా సంస్థలు భద్రతా బలగాల కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని సీఏపీఎఫ్‌ పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర బలగాలను అడ్డుకునేందుకు తరచూ రోడ్లు బ్లాక్‌ చేస్తున్నారని, అందువల్ల విధినిర్వహణ కష్టమవుతోందని తెలిపింది.

**బీరేన్‌ సింగ్‌ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న పార్టీ**

మూడు నెలలుగా మణిపుర్‌ రాష్ట్రం రావణ కాష్ఠంలా రగులుతోంది. రెండు జాతుల మధ్య చెలరేగిన ఘర్షణలు రోజుల తరబడి కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎన్‌.బీరేన్‌ సింగ్‌ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు 'కుకీ పీపుల్స్‌ అలయన్స్‌' (కేపీఏ) ప్రకటించింది.

# సముద్రంలో పడవలు బోల్తా..

రోమ్‌, ఆగస్టు 6 : ఇటలీ సముద్ర తీరంలో విషాదం చోటు చేసుకుంది. మధ్యధరా సముద్రంలో వలసదారులతో ప్రయాణిస్తున్న రెండు పడవలు లాంపేడుసా ద్వీపానికి దగ్గరలో బోల్తా పడ్డాయి. ఈ ఘటనలో 30 మంది వలసదారులు గల్లంతయ్యారు. 57 మందిని ఇటాలియన్‌ కోస్ట్‌కార్డ్‌ సిబ్బంది రక్షించారు. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలు లభించినట్లు కోస్ట్‌కార్డ్‌ తెలిపారు. ట్యునీషియాలోని స్ఫాక్స్‌ నుంచి యూరప్‌కు ఈ పడవలు బయలుదేరినట్లు వెల్లడించారు. ఒక పడవలో 48 మంది, మరో పడవలో 42 మంది వలసదారులు ప్రయాణిస్తున్నారు. లాంపేడుసా ద్వీపానికి 23 నాటికల్‌ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఇటాలియన్‌ అధికారులు విచారణకు ఆదేశించారు. 'ఈ సమయంలో సముద్రంలో పరిస్థితి అల్లకల్లోలంగా ఉంటుంది. వలసదారులను పడవల్లో పంపిన వారికి ఈ విషయం తెలిసే ఉంటుంది. ఈ పరిస్థితుల్లో వారిని సముద్రం గుండా పంపడం అంటే.. వారిని హత్య చేయడంతో సమానం. ఈ చర్యకు పాల్పడినవారు కచ్చితంగా శిక్షార్హులు'అని అగ్రిజెంటో పోలీసు అధికారి ఇమ్మాన్యుయేల్‌ రిసిఫారి తెలిపారు. మరో ఘటనలో.. 20 మందితో కూడిన మరో పడవ గత శుక్రవారం నుంచి లాంపేడుసా ప్రాంతంలో రాళ్లను ఢీ కొట్టడంతో కొండ ప్రాంతంలో ఇరుక్కుపో యిందని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. పడవలో ఉన్నవారిని రక్షించేందుకు కోస్టార్డు సిబ్బంది సముద్ర మార్గంతోపాటు, హెలికాప్టర్‌ ద్వారా చేసిన ప్రయత్నాలు ఫలించలేదని వెల్లడించాయి. ప్రస్తుతం పడవలోని 20 మంది ఆ ప్రాంతంలో చిక్కుకుపోయారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి.

# రైల్వే స్టేషన్లకు కొత్త హంగులు

(మొదటిపేజీ తరువాయి)

మొదట విడతలో 508 రైల్వే స్టేషన్ల పనులు మొదలుకానున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం రూ.24,470 కోట్లను కేటాయించినట్లు తెలిపారు ప్రధాన మంత్రి. మొదటి విడతలో ఏపీలోని 18 రైల్వే స్టేషన్లను తెలంగాణలోని 39 స్టేషన్లకు గాను మొదట 21 రైల్వే స్టేషన్లను ఆధునీకరించనున్నారు. ఏపీలోని రైల్వే స్టేషన్లకు రూ.453 కోట్లు తెలంగాణలోని రైల్వే స్టేషన్లకు రూ.893 కోట్ల నిధులతో రైల్వే స్టేషన్లకు కొత్త హంగులు అద్దనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో ప్లాజా మోడల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునర్నిర్మించనున్నారు. వచ్చే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వే స్టేషన్లను పునరుద్ధరించనున్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో..**

ఏపీలో కాకినాడ టౌన్‌ జంక్షన్‌, తుని, పిడుగురాళ్ల, రేపల్లె, తెనాలి, కర్నూలు సిటీ, దొనకొండ, ఒంగోలు, సింగరాయకొండ, పలాస, అనకాపల్లి, దువ్వాడ, విజయనగరం జంక్షన్‌, భీమవరం టౌన్‌, ఏలూరు, నరసపూర్‌, నిడదవోలు జంక్షన్‌, తాడేపల్లిగూడెం స్టేషన్లు.. తెలంగాణలో ఆదిలాబాద్‌, హనుమకొండ కాజీపేట జంక్షన్‌, హఫీజ్‌ పేట, హప్పుగూడ, హైదరాబాద్‌, మలక్‌ పేట, జనగాం, కరీంనగర్‌, ఖమ్మం, మధిర, భద్రాచలం రోడ్‌, మహబూబాబాద్‌ హైటెక్‌ సిటీ, మహబూబాబాద్‌, మహబూబ్‌ నగర్‌, కామారెడ్డి, నిజామాబాద్‌ జంక్షన్‌, జహీరాబాద్‌, పెద్దపల్లి రామగుండం, మల్కాజిగిరి జంక్షన్‌, వికారాబాద్‌ తాండూరు, యాదాద్రి స్టేషన్లను ఆధునీకరించనున్నారు.

ఏపీ, తెలంగాణ మినహాయించి రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తర ప్రదేశ్‌లో 55, బీహార్లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22, గుజరాత్‌లో 21, జార్ఖండ్‌లో 20, తమిళనాడులో 18, హర్యానాలో 15, కర్ణాటకలో 13 రైల్వే స్టేషన్లను ఆధునీకరించనున్నారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ.. ఇప్పుడు ప్రపంచ దేశాల దృష్టి మొత్తం భారతదేశం వైపే ఉందన్నారు. ప్రపంచస్థాయిలో భారత ప్రతిష్ట పెరిగిందని, ప్రపంచం దృష్టిలో భారతదేశ స్థాయి కూడా పెరిగిందని అన్నారు. దీని వెనుక రెండు ప్రధాన కారణాలున్నాయి.. మొదటిది సుమారు 30 ఏళ్ల తర్వాత భారత్‌ దేశంలో ఒక ప్రభుత్వం పూర్తి స్థాయి మెజారిటీ సాధించడం కాగా రెండవది పూర్తి స్థాయి మెజారిటీ సాధించిన ప్రభుత్వం సవాళ్ళను స్వీకరించి కీలక నిర్ణయాలు తీసుకుని నిర్విరామంగా పనిచేయడమేనని అన్నారు.

# రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దేశ్యమేంటంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, తిరోగమన విధానాలపై ప్రజలను చైతన్యం చేయటానికి ఈ యాత్ర అన్నారు. అంతేకాకుండా.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అన్ని రకాల అప్పులపై చర్చించేందుకు తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని జరపాలని ఆయన కోరారు. మరోవైపు అమర్‌ రాజా కంపెనీ బస్సుపై, ఉద్యోగులపై వైసీపీ శ్రేణులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రామకృష్ణ పేర్కొన్నారు.

# మూగబోయిన ఉద్యమగళం..

హైదరాబాద్‌, ఆగస్టు 6 (మనం న్యూస్‌): ప్రజా గాయకుడు గద్దర్‌ (74) ఇకలేరు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం (ఆగస్టు 6) కన్నుమూశారు. గుండెపోటుతో కొద్దిరోజుల కిందట అమీర్‌పేటలోని అపోలో స్పెక్ట్రా హాస్పిటల్లో చేరిన గద్దర్‌ అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన్ను పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఇంతలోనే ఆయన కన్నుమూయడం బాధాకరం. ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్‌.. పీపుల్స్‌ వార్‌, అనంతరం మావోయిస్టు, తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్ల మంది ప్రజలను ఉత్తేజపరిచారు. గద్దర్‌ 1949లో తూప్రాన్‌లో జన్మించారు. ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్‌ రావ్‌. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చారు. 1987లో కారంచేడు దళితుల హత్యలపై గద్దర్‌ అవిశ్రాంతంగా పోరాటం చేశారు. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే 1997 ఏప్రిల్‌ 6న గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. అమ్మ తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చిన గద్దర్‌. నీ పాదం మీద పుట్టుమచ్చనై పాటకు నంది అవార్డు అందుకున్నారు. అయితే, నంది అవార్డును తిరస్కరించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన వివిధ ఉద్యమ రీతుల్లో సాంస్కృతిక ఉద్యమం అత్యంత కీలకమైంది. రాజకీయ పార్టీలు ప్రజలను పోరాటం వైపు ఉసిగొలిపితే.. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన ఘనత మాత్రం తెలంగాణ సాంస్కృతిక కళాకారులది. తొలి, మలి దశ అన్న తారతమ్యం లేకుండా ఆది నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహరహం పరితపించిన గాయకుడు, ప్రజాకవి గద్దర్‌. ఆయన పాత్ర రాష్ట్ర ఉద్యమంలో ప్రత్యేకమైంది.

**గద్దర్‌ ప్రస్థానమిదీ..**

గద్దర్‌ అసలు పేరు గుమ్మడి విఠల్‌ రావు. మెదక్‌ జిల్లా తూప్రాన్‌ గ్రామంలో ఓ నిరుపేద దళిత కుంటుంబంలో 1949లో శేషయ్య, లచ్చమ్మ దంపతులకు జన్మించాడు. విద్యాభ్యాసం నిజామాబాద్‌, మహబూబ్‌ నగర్‌ జిల్లాల్లో, హైదరాబాద్‌లో ఇంజనీరింగ్‌ విద్య పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచి పోరాట భావాలు కలిగిన గద్దర్‌ తెలంగాణ వెనుకబాటు తనాన్ని, వలస పాలకుల ఆధిపత్యంలో శిథిలమవుతున్న తెలంగాణ జీవన విధానాన్ని కళ్లారా చూస్తున్న గద్దర్‌ ప్రత్యేక రాష్ట్ర సాధనే సమస్యలన్నింటికి పరిష్కారమని భావిస్తూ వచ్చారు. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్‌ చురుగ్గా పాల్గొన్నారు.

**గద్దర్‌ పేరు వచ్చిందిలా...**

గద్దర్‌ ఉద్యమ భావ వ్యాప్తికి బుర్రకథను ఎంచుకున్నారు. ఓ రోజు ఆయన ప్రదర్శనను చూసిన సినీ దర్శకుడు బి.నరసింగ రావు... భగత్‌ సింగ్‌ జయంతి రోజున ఒక ప్రదర్శన ఇవ్వాలని కోరారు. దీనికి అంగీకరించిన గద్దర్‌ ఆ రోజు ప్రదర్శన ఇచ్చారు. ఆ తర్వాత నరసింగరావు ప్రోత్సాహంతో ప్రతీ ఆదివారం బుర్రకథ ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971 లో గద్దర్‌ అనే ఆల్బమ్‌ కోసం ఆయన ఆపర రిక్షా పేరుతో ఓ పాట రాశారు. ఆ తర్వాత ఆ పాట మంచి శ్రోతల ఆదరణ లభించడంతో విఠల్‌ రావు పేరు గద్దర్‌గా స్థిరపడింది. ఆ తర్వాత కుటుంబ నియం త్రణ, పారిశుధ్యం వంటి సామాజిక అంశాలపై గద్దర్‌ బుర్రకథలు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించే వారు. బుర్రకథలతో పాటు పాటలు కూడా రాసి, సొంతంగా పాడే వారు. 1972లో ఏర్పాటైన జననాట్య మండలి అనే సంస్థ గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, ఆకృత్యాలను ఎదురించి... ప్రజలను... ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు ఏర్పడింది.

**బ్యాంకు ఉద్యోగం.. ఆ వెంటనే పెళ్లి..**

1975లో గద్దర్‌కు కెనరా బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం రాగానే పెళ్లి చేసుకున్నారు. ఆయనకు భార్య పేరు విమల, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు సూర్యుడు, చంద్రుడు, వెన్నెల. చంద్రుడు 2003లో అనారోగ్యంతో మరణించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మాభూమి సినిమాలో గద్దర్‌ సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించారు. 'బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్‌ స్వయంగా పాడి గజ్జె కట్టి ఆడారు. ఈ పాటకు గద్దర్‌కు మంచి గుర్తింపు వచ్చింది. సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై తన మదిలోనే నిత్యం సంఘర్షణ జరిపేవారు గద్దర్‌. 1984లో బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేసి 1985లో కారంచేడులో దళితులపై జరిగిన హత్యాకాండకు వ్యతిరేకంగా పోరాటం జరిపారు.

జన నాట్య మండలిలో క్రియాశీల సభ్యునిగా చేరారు.

**పాటలతోనే ప్రత్యేక గుర్తింపు..**

'సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో.. లచ్చుమమ్మో.. నువ్వు చినబోయి కూచున్న వెందుకమ్మో.. ఎందుకమ్మో.. చలికాలమొచ్చింది చాప చింపులు లేవు.. బొంత కుడుదామంటే బట్ట పేల్కలు లేవు' అని దళితుల దైన్యాన్ని కళ్లకు కట్టనట్టు వివరించారు గద్దర్‌. తన పాటలను తన బృందంతో కలిసి క్యాసెట్లు, సీడీలుగా తయారు చేసి విక్రయించేవారు. ఇవి వేలాదిగా అమ్ముడు పోయేవి. 1980 దశకంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా గద్దర్‌ పాటలే వినిపించేవంటే అతిశయోక్తి కాదు.

**గద్దర్‌పై కాల్పులు.. శరీరంలోకి ఆరు బుల్లెట్లు..**

1997 ఏప్రిల్‌ 6న గద్దర్‌ ఇంట్లో ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గద్దర్‌పై కాల్పులు జరిపారు. ఆయన శరీరంలోకి ఆరు బుల్లెట్లు దిగాయి. తూటాలన్నింటిని వైద్యులు ఆపరేషన్‌ చేసి తొలగించినా నడుము భాగంలో ఒక్క బుల్లెట్‌ మాత్రం అలాగే ఉంది. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని డాక్టర్లు తేల్చి చెప్పారు. ఇప్పటికీ ఆయన ఒంట్లో ఆ బుల్లెట్‌ అలాగే ఉంది. పోలీసులే గద్దర్‌పై కాల్పులు జరిపారని కుంటుబ సభ్యులు అనుమానిస్తున్నారు. అయితే ఇప్పటికీ ఆ కేసు కొలిక్కి రాలేదు. అయినా పోలీసుల బాధలు వర్ణిస్తూ 'పొట్టా కూటి కోసం కొడుకు పోసుసుల్ల చేరినాడు... యాడా ఉన్నడో కొడుకు.. ఏమీ తిన్నడో...' అని పాడారు గద్దర్‌. తనపై జరిగిన హత్యా యత్నాన్ని వర్ణిస్తూ... నను గన్న తల్లులారా తెలుగు తల్లి పల్లెలారా.. మీ పాటనై వస్తున్నానమ్మో... మీ పాదాలకు వందనాలమ్మో... ఎడమా చేతిన దిగిన తూట ఎత్తామంది ఎర్రా జెండా' అని వర్ణించారు.

**ఒకే వేదికపై కేసీఆర్‌, గద్దర్‌..**

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్‌ అనేక వేదికలపై ప్రస్తుత సీఎం కేసీఆర్‌తో కలిసి వేదికలు పంచుకున్నారు. గద్దర్‌ను కేసీఆర్‌ ప్రజా యుద్ధనౌకగా కీర్తించేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గద్దర్‌ కాంగ్రెస్‌ పార్టీ నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో గద్దర్‌, కేసీఆర్‌ దూరం దూరంగానే ఉంటున్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్‌ పేరుతో ఆయన సొంతంగా రాజకీయ పార్టీ పెట్టారు.

## గద్దర్‌-పవన్‌ మధ్య ప్రత్యేక అనుబంధం..

ప్రజాగాయకుడు గద్దర్‌ మృతి పట్ల పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమకారుడు గద్దర్‌ మరణం తీవ్ర విషాదకరమని జనసేన అధినేత పవన్‌ కళ్యాణ్‌ అన్నారు. తన పాటలతో, మాటలతో తెలంగాణ ఉద్యమాన్ని సైతం ఉత్తేజపరిచిన విప్లవ వీరుడి మరణం సందర్భంగా జనసేన పార్టీ తరఫున నివాళులు అర్పిస్తూ, ఆయన కుటుంబానికి, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. జనసేన అధినేత పవన్‌ కళ్యాణ్‌, ప్రజాగాయకుడు గద్దర్‌ కు ప్రత్యేక అనుభందం ఉంది. గద్దర్‌ పాటలంటే పవన్‌కు చాలా ఇష్టం. ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు కూడా పవన్‌ కళ్యాన్‌ ను గద్దర్‌ కలిసి అభినందించారు. పవన్‌ కల్యాణ్‌ దక్షిణ భారత సంస్కృతి మీద తీసుకున్న వైఖరిని తాను బలపరుస్తున్నట్లు గద్దర్‌ చెప్పారు. కష్ట సుఖాల్లో పవన్‌ ఆదుకున్నారని.. తనతో ఎంతో చనువు ఉందని గతంలో చాలా ఇంటర్వ్యూల్లో గద్దర్‌ చెప్పారు. పవన్‌ ను కలిసినప్పుడు తన జేబులో ఎన్ని డబ్బులుంటే అన్ని తీసుకునేవాడినని..తమ మధ్య అంత చొరవ ఉండేదన్నారు. తనకు తమ్ముడిలాంటి వాడని తెలిపారు.

గద్దర్‌ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు (జులై28)న పవన్‌ వెళ్లి పరామర్శించారు. గద్దర్‌ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ధైర్యంగా ఉండమని త్వరలోనే కోలుకుంటారని గద్దర్‌ కు భరోసా ఇచ్చారు పవన్‌ . ఈక్రమంలో పవన్‌ కు గద్దర్‌ కూడా సలహాలు ఇచ్చారు. రాజకీయం ఓ పద్మవ్యూహం అని.. అతి జాగ్రత్తగా ముందుకు వెళ్లాలని పవన్‌కు గద్దర్‌ సూచించారు. పవన్‌ విజయం సాధించాలని ఓ అన్నగా గద్దర్‌ ఆకాంక్షించారు.

## గద్దర్‌కు తెలుగు జాతి సెల్యూట్‌ చేస్తోంది: సీఎం జగన్‌



ఈ నేపథ్యంలో గద్దర్‌ మృతిపై ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌..'బడుగు, బలహీనవర్గా విప్లవ స్ఫూర్తి గద్దర్‌. ఆయన పాట ఎప్పుడూ సామాజిక సంస్కరణ పాటే. గద్దర్‌ నిరంతరం సామాజిక న్యాయం కోసమే బ్రతికారు. గద్దర్‌ మరణం ఊహించలేనిది. సామాజిక న్యాయ ప్రవక్తల భావాలు, మాటలు, వారి జీవితాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూ జీవించే ఉంటాయి. గద్దర్కు తెలుగు జాతి సెల్యూట్‌ చేస్తోంది. గద్దర్‌ కుటుంబ సభ్యులకు మనమంతా బాసటగా ఉందాం' అని అన్నారు.

## గద్దర్‌ మృతికి ప్రధాన కారణం.. వైద్యులు వెల్లడి!

తెలంగాణ ప్రజల గొంతుక మూగబోయింది. ఇన్ని రోజులు తన పాటలతో ఉర్రూతలూగించిన ప్రజా గాయకుడు గద్దర్‌ ఇకలేరు. అనారోగ్యం కారణాలతో ఆస్పత్రిలో చేరిన ఆదివారం (ఆగస్టు 6) అమీర్‌పేట్‌లోని అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో కన్నుమూశారు. అయితే రెండు రోజుల క్రితమే అపోలో ఆసుపత్రిలో గుండె చికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలో గుండె ఆపరేషన్‌ సక్సెస్‌ అయినట్టు కూడా వైద్యులు ప్రకటించారు. కానీ అంతలోనే ఆయన మృతిచెందడం విషాదకరంగా మారింది. ఆయన మరణించడానికి గల కారణాలపై వైద్యులు బులెటిన్‌ విడుదల చేశారు. గద్దర్‌ మృతికి గల ప్రధాన కారణాలను వెల్లడించారు. ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్ర సమస్యలతోనే గద్దర్‌ కన్నుమూసినట్లు వైద్యులు తెలిపారు. జూలై 20న తీవ్రమైన గుండెజబ్బుతో ఆస్పత్రిలో చేరిన ఆయనకు.. ఆగస్టు 3వ తేదీన బైపాస్‌ సర్జరీ చేశారు. అయినప్పటికీ ఆయనకు గతంలో ఉన్న ఊపిరితిత్తుల సమస్య తలెత్తడంతో కోలుకోలేక మృతి చెందారని బులెటిన్లో వైద్యులు ప్రకటించారు.

## ప్రజలకు గద్దర్‌ బహిరంగ లేఖ

**తిరిగి ప్రజా పోరాటంలోకి వస్తానన్న ప్రజా గాయకుడు**

**గుండె చికిత్స విజయవంతమైన అనంతరం లేఖ**

**వారం వ్యవధిలోనే తుదిశ్వాస**

ప్రజా పాట ఆగిపోయింది.. ప్రజా 'యుద్ధనౌక' అలసిపోయింది. ఇక సెలవు అంటూ దిగికేగింది. తెలంగాణ రాష్ట్రం సాధనలో కీలక పాత్ర పోషించిన గద్దర్‌ ఇక లేరు. గత నెల 31 తేదీన ప్రజలకు ఒక లేఖ రాశారు. తాను త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలోకి వస్తానంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. కానీ తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. ఇప్పుడు అదే ప్రజల్ని తీవ్రంగా బాధిస్తోంది. తిరిగి వస్తావని మాట ఇచ్చావు కదా.. గద్దర్‌ అన్నా.. మరి ఇదేంటి అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.

**ఇటీవల గద్దర్‌ రాసిన లేఖ ఇదే..**

గుమ్మడి విఠల్‌ నాపేరు. గద్దర్‌ నాపాట పేరు. నా బతుకు సుదీర్ఘ పోరాటం. నా వయస్సు 76 సంవత్సరాలు. నా వెన్నుపూసలో ఇరుక్కున్న తూటా వయస్సు 25 సంవత్సరాలు. ఇటీవల నేను పీపుల్స్‌ మార్చ్‌ పాదయాత్రకు మద్దతుగా 'మా భూములు మాకే' నినాదంతో పాదయాత్రలో పాల్గొన్నాను.

నా పేరు జనం గుండెల చప్పుడు. నా గుండె చప్పుడు ఆగిపోలేదు. కానీ ఎందుకో గుండెకు గాయం అయ్యింది. ఈ గాయానికి చికిత్సకై అమీర్‌ పేట/ బేగంపేట లోని శ్యామకరణ్‌ రోడులో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లో ఇటీవల చేరాను. జూలై ఇరువై నుండి నేటి వరకు అన్నిరకాల పరీక్షలు, చికిత్సలు తీసుకుంటూ కుదుట పడుతున్నాను.

గుండె చికిత్స నిపుణులు డాక్టర్‌ దాసరి ప్రసాదరావు, డాక్టర్‌ డి.శేషగిరిరావు, డాక్టర్‌ వికాస్‌, డాక్టర్‌ కిరణ్‌ కుమార్‌ రెడ్డి, డాక్టర్‌ ఎన్‌.నర్సప్ప (అనిస్తీషియా), డాక్టర్‌ ప్రఫుల్‌ చంద్ర నిరంతర పర్యవేక్షణలో వైద్యం అందుతున్నది. గతంలో నాకు డాక్టర్‌ జి.సూర్య ప్రకాశ్‌ గారు, బి.సోమరాజు గారు వైద్యం చేశారు.

పూర్తి ఆరోగ్యంతో కోలుకొని తిరిగి మీ మధ్యకు వచ్చి సాంస్కృతిక ఉద్యమం తిరిగి ప్రారంభించి, ప్రజల రుణం తీర్చుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను.

నా యోగ క్షేమాలు విచారించడానికి అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌ అమీర్‌ పేట్‌, హైదరాబాద్‌కు చెందిన కింది నెంబర్‌ : 8978480860 (ఫ్రంట్‌ ఆఫీస్‌)కు సందేశం పంపవల్సిందిగా విజ్ఞప్తి.

**ఇట్లు**

**ప్రజా గాయకుడు**

**మీ గద్దర్‌**

# వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు, రేపు సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

మైదానం నుంచి బయలుదేరి డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలోని గురజాపులంక, తర్వాత తానే లంక రామాలయంపేట గ్రామం, అనంతరం అయినవిల్లి మండలం తోటరాముడివారిపేట, కొండుకుదురు చేరుకుని వరద బాధితులతో సమావేశమవుతారు. అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

**పోలీసు వలయంలో గొమ్ముగూడెం**

మరోవైపు కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామం పోలీసు వలయంలోకి వెళ్లింది. దాచారం నుంచి గొమ్ముగూడెం వరకు దాదాపు రెండు వేల మంది పోలీసులను మోహరించారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులకు తప్ప ఇతరులకు ఆ గ్రామంలోకి ప్రవేశాన్ని నిషేధించారు. గ్రామంలో 240 కుటుంబాలు ఉండగా, ప్రస్తుతం వారంతా దాచారం పునరావాస కేంద్రంలో తల దాచుకుంటున్నారు. సోమవారం ఉదయం వారిని ప్రత్యేక బస్సుల ద్వారా గ్రామానికి తరలిస్తారు. వారు కాక, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల నుంచి 200 మంది పార్టీ ముఖ్య కార్యకర్తలను అనుమతించనున్నారు. వీరందరికీ పాసులు జారీ చేసి, వారిని మాత్రమే ఆ గ్రామంలోకి అనుమతించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామానికి 5 కి.మీ. దూరంలోని సీతారామపురం వద్ద బారికేడ్లు పెట్టి, అక్కడ పోలీసు పహారా ఏర్పాటు చేశారు. పత్రికా విలేకర్లకు కూడా ప్రవేశం లేదని అధికారులు తెలిపారు. ఎల్‌1 పాసులు ఉన్నవారికి తప్ప ఇతరులకు ప్రవేశం ఉండదని ఏలూరు జేసీ లావణ్యవేణి ఆదివారం వెల్లడించారు.

# సైకో టైమ్‌ అయిపోయింది

(మొదటిపేజీ తరువాయి)

తనతో పెట్టుకోలేక పోలీసులను నేరాల్లో భాగస్వాముల్ని చేస్తున్నారని మండిపడ్డారు. వ్యక్తులు శాశ్వతం కాదని.. రాష్ట్రం శాశ్వతం అని గుర్తించి ప్రజలు ఓటేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# రాయలసీమ ద్రోహి చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 6 (మనం న్యూస్‌): పుంగనూరులో పోలీసులపై టీడీపీ దాడులను నిరసిస్తూ ఎన్టీఆర్‌ జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద నిరసనలు చేపట్టారు. నల్ల రిబ్బన్లతో చంద్రబాబు దిష్టిబొమ్మకు శవయాత్ర చేసి దగ్గం చేశారు వైసీపీ నాయకులు, కార్యకర్తలు. ఆ నిరసనల్లో మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌, మేయర్‌ భాగ్యలక్ష్మి, ఏపీఐడీసీ చైర్మన్‌ పుణ్యశీల పాల్గొన్నారు. అనంతరం వెల్లంపల్లి శ్రీనివాస్‌ మాట్లాడుతూ.. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అని దుయ్యబట్టారు. హింసను ప్రోత్సహించి ప్రభుత్వాన్ని అస్థిర పరచేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రూట్‌ మ్యాప్‌ ప్రకారం కాకుండా పుంగనూరు ఊరిలోకి వెళ్తానని చంద్రబాబు మొండికేయడంతో ఘర్షణ మొదలైందని వెల్లంపల్లి తెలిపారు. లా అండ్‌ ఆర్డర్‌ కోసమే చంద్రబాబును పోలీసులు అడ్డుకున్నారని వెల్లంపల్లి శ్రీనివాస్‌ పేర్కొన్నారు. అడ్డుకున్న పోలీసులపై రాళ్ళతో దాడిచేశారని.. అయినా పవన్‌ కళ్యాణ్‌ చంద్రబాబుకు సపోర్ట్‌ చేస్తున్నాడని మండిపడ్డారు. సీఐ అంజూ యాదవ్‌ ఒక కార్యకర్తను కొడితే పవన్‌ కళ్యాణ్‌ హుటాహుటిన బయల్దేరాడు.. ఇప్పుడు పోలీసులపై జరిగిన దాడి పవన్‌కి కనిపించట్లేదా అని వెల్లంపల్లి ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు కుప్పంలో గెలవడని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పెద్దిరెడ్డి పై వ్యక్తిగత కక్షతో చంద్రబాబు అల్లర్లకు పాల్పడుతున్నారని.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఓడించడం చంద్రబాబు వల్లకాదని వెల్లంపల్లి శ్రీనివాస్‌ అన్నారు.

# చంద్రబాబుకు బుర్ర పనిచేయడం లేదు: మంత్రి అంబటి

అమరావతి, ఆగస్టు 6 (మనం న్యూస్‌): టీడీపీ అధినేత చంద్రబాబు రాయలసీమ పర్యటనపై మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు అధికారం కోసం ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. అధికారం కావాలనే ఆతృతతో గందరగోళాలు సృష్టిస్తున్నారన్నారు. పుంగనూరులో పోలీసులపై దాడి దారుణం అన్నారు. పుంగనూరులో వైఎస్సార్‌ పార్టీ కార్యకర్తలకు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు మధ్య జరిగినటువంటి తగాదా కాదన్నారు. అది పోలీసులకు చంద్రబాబుకు మధ్య జరిగిన తగాదా అని పేర్కొన్నారు. చంద్రబాబు అర్ధాంతరంగా తన రూట్‌ను మార్చుకుని పుంగనూరు రావాలని అనుకోవడమే ఆయన చేసిన తప్పు అన్నారు.

# డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ మహమ్మారి ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ ఆరోగ్యం మీద తన గుత్తాధిపత్యం స్థాపించుకోవడానికి, కొనసాగించుకోవడానికి చేస్తున్న ప్రయత్నం మే 2024 కల్లా పూర్తి కావాలని భావిస్తోంది. వీటి ద్వారా అన్ని దేశాలలో ఆరోగ్యంపై జాతీయ ప్రణాళికలను శాసించే విధంగా ఈ ఒప్పందాలను తయారు చేస్తున్నారు. ముసాయిదా ఒప్పందాల గురించి చర్చించడం ప్రారంభించారు. అయితే, ఇది కేవలం ఆరోగ్య రంగం కాకుండా ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారం తదితర రంగాలకు కూడా తన 'ప్రభావం' విస్తరించే ప్రయత్నంలో డబ్ల్యూహెచ్‌ఓ ఉంది. దీని వెనుక ఉన్న శక్తులు బిల్‌ గేట్స్‌, క్లాస్‌ శ్వాబ్‌ (వరల్డ్‌ ఎకనామిక్‌ ఫోరమ్‌) వంటి ప్రముఖులు ఉన్నారు. ఒక ప్రపంచ ప్రభుత్వాన్ని, ఒక కొత్త ప్రాపంచిక వ్యవస్థను స్థాపించడానికి చేస్తున్న ప్రయత్నమే ఇది. భారత దేశం కూడా ఈ చర్చలలో పాల్గొంటోంది. కానీ మన దేశంలో, పార్లమెంటులో దీనిపై చర్చ లేదు. కనీసం ప్రస్తావన కూడా చాల తక్కువ. పైగా చాలా మంది ప్రజలకు అసలు ఈ విషయం కూడా తెలియదు. ఈ విషయం మీద అవగాహన పెంచాల్సిన అవసరం మాత్రం ఉంది. భారత ప్రజాస్వామ్యాన్ని, సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. కాబట్టి ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో ఒక సమావేశం నిర్వహిస్తున్నారు అధికారులు.

రౌండ్‌ టేబుల్‌ సమావేశం : డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ మహమ్మారి

ఒప్పందం : దేశ సార్వభౌమత్వానికి, పౌరుల హక్కులకు పొంచి ఉన్న విపత్తు

తేదీ : 09-08-2023

సమయం : ఉదయం 10 - 2 గంటలకు

ప్రదేశం : ఆడిటోరియం సెమినార్‌ హాల్‌, సెంటర్‌ ఫర్‌ ఎకనామిక్స్‌ సోషల్‌ స్టడీస్‌ (సెస్‌) బేగంపేట్‌, హైదరాబాద్‌

వక్తలు : ప్రొఫెసర్‌ కోదండరాం, డా.దొంతి నర్సింహా రెడ్డి, సరస్వతి కవుల ప్రెజెంటేషన్‌ తర్వాత ఓపెన్‌ ఫోరమ్‌ చర్చ.

## బ్రాహ్మణ కాల్వ ఏఏడబ్ల్యూలో వైభవంగా మాతమ్మ తల్లి తిరనాళ్లు

- మాతమ్మ తిరనాళ్లకు పట్టు వస్త్రాలను సమర్పించిన పులివర్తి నాని



రామచంద్రాపురం, ఆగస్టు 6, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం రావిళ్ళ వారి పల్లె పంచాయతీ, బ్రాహ్మణ కాల్వ ఏ.ఏ. డబ్ల్యూ నందు మాతమ్మ తల్లి తిరనాళ్లు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాతమ్మ తల్లికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా పులివర్తి నాని గారికి మంగళ వాయిద్యాలతో, హోరెత్తిన డప్పులు, బాణాసంచా మోతతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఆహ్వానం పలికారు. అమ్మవారికి సారె సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ పెద్దలు గ్రామస్తులు నాని గారికి తీర్థప్రసాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## నవధాన్యాల గడ్డిని టిటిడి గోశాలకు వితరణ



పూతలపట్టు, ఆగస్టు 6, మనం న్యూస్ : పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డి పల్లికి చెందిన మధుసూదన్ రెడ్డి హేమలత భార్య భర్తలు ప్రకృతి వ్యవసాయం ద్వారా నవధాన్యాలను పండించి తిరుమల తిరుపతి గోశాలకు ఉచితంగా పంపిణీ చేశారు. మూడు నెలల పాటు వీరి భూమిలో పండించి ఎలాంటి రసాయన ఎరువులు వేయకుండా ద్రవ జీవామృతం. ఘన జీవామృతం లతో నవధాన్యాలు పండించారు. టిటిడి గోవులకి అందించాలని ఉద్దేశంతో సుమారు 7 టన్నుల గడ్డిని టిటిడి గోశాల అధికారి సుమన్‌కి ఉచితంగా అందించారు. ప్రకృతి వ్యవసాయంతో చేసేసిన ఈ గడ్డిని పశువులు తినడం వల్ల వాటి ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యం కూడా బాగా ఉంటుందని నవధాన్యాలను పండిస్తున్నామని హేమలత తెలిపారు. నవధాన్యాల పంటకు ఎలాంటి చీడలు పట్టకుండా కషాయాలను పిచికారి చేస్తామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతులుగా ఉంటామని వారు తెలిపారు.

## వినాయక స్వామి వారి ఉభయ దారుల సమావేశం



కాణిపాకం, ఆగస్ట్ 6, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం 2023 వ సంవత్సర వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో 14 గ్రామస్తుల ఆలయ ఉభయ దారులతో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం నందు తేదీ – 18.09.2023 వినాయకచవితి నుండి తేదీ – 08.10.2023 తెప్పోత్సవం, వరకు 21 రోజులపాటు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలని చర్చించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , మరియు ఈ.వో వెంకటేశు , స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, మాజీ చైర్మన్లు జగన్నాథ రెడ్డి, మణి నాయుడు, ఏఈఓ లు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, సూపరెంటెంట్ రంగస్వామి, ఆలయ ఉభయదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కుప్పం, ఆగస్టు 6, మనం న్యూస్ : గుడుపల్లి మండలం కుప్పిగానిపల్లి పంచాయితీ కుప్పిగానిపల్లి గ్రామంలో నారాయణప్ప మృతి చెందడంతో ఆయన దహన సంస్కారాలకు 10వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్సీ భరత్ సహాయంతో వాళ్ల కుటుంబ సభ్యులకు అందజేసిన మండల జడ్పీటీసీ సభ్యులు డి. క్రిష్ణమూర్తి , స్థానిక ఎంపీటీసీ వెంకటేష్, వెంకటాచలం, కృష్ణప్ప గౌడు, షరీఫ్ భాయ్, నరసింహ ,వేణు మరియు వైస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

# మంచినీటి చెరువులో అక్రమంగా మట్టి తీసేసారు బాబాయ్..?

- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు..
- గ్రామస్తులు ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఇరిగేషన్ అధికారులు ఎక్కడున్నారు.?







బంగారుపాలెం, ఆగస్టు 6, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని కేజీ సత్రం. చికురు పల్లిగ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి చెరువు మట్టిని అక్రమంగా ఓ వ్యక్తి తన సొంత పొలానికి మట్టి జేసి బండితో ట్రాక్టర్ తో అక్రమంగా మట్టి తొలగిస్తున్న ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఆ గ్రామస్తులు ఆదివారం ఫోన్ ద్వారా మీడియాకు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన సి మునుస్వామి కుమారుడు జయ కుమార్. మంచినీళ్ల కుంటను. (చెరువు). మట్టిని అక్రమంగా తన సొంత భూమికి తోలుతున్నారు. ఈ విషయం పై మండల అధికారులు జిల్లా అధికారులు విచారించి మట్టి తోలకుండా ఆపాలని ఆ గ్రామస్తులు కొంతమంది అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఇలా చెరువులో రోజురోజుకు మట్టి ఎత్తేస్తుంటే చెరువులు నిండి పొలాలకు నీళ్ల పోతే బాగుంటుందని రైతన్నలు పంపుతున్నారు. ఈ చెరువు నిలిచే పొలాలకు నీళ్ల అంతాయని రైతన్నలు అంటున్నారు. అలాగే మంచినీటి కుంట. (చెరువు) ఆ గ్రామములో కొంతమంది మట్టి వారికి ఎప్పుడు ఇష్టం వస్తుందో అప్పుడు తోలుతూనే ఉంటారు. ఆ గ్రామములో వీఆర్వో. పంచాయతీ కార్యదర్శి. ఇరిగేషన్ అధికారులు. సచివాలయం సిబ్బంది. పట్టించుకోకపోవడం లేదా వారికి చెరువులో మట్టి తీసుకోవడానికి ముడుపులు అంత ఉందా అని ఆ గ్రామస్తులు పంపుతున్నారు. ఇంకనైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మట్టి తొలగించకుండా చూడాలని గ్రామస్తులు తెలిపారు

# మలుపు తిరుగుతున్న మహిళ అధ్యాపకురాలి హత్య కేసు

- ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు..
- పోలీసుల అదుపులో మరో ముగ్గురు నిందితులు..
- మొత్తం15 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు..
- తీగ లాగితే కదులుతున్న డొంక..
- తవ్వేకొద్దీ విస్తు గొలిపే వాస్తవాలు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 6, మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లిలో తీవ్ర సంచలనం సృష్టించిన ప్రైయివేటు కళాశాల మహిళా అధ్యాపకురాలు రుక్సానా హత్య కేసు మలుపు తిరుగుతోంది. సంఘం ఫంక్షన్ హాలు సమీపంలోని ప్రశాంత్ నగర్ లో ఈ నెల 3వ తేది సాయంత్రం దారుణ హత్యకు గురైన విషయం పాఠకులకు తెలిసిందే. ఒంటరిగా వెళుతున్న ఆమెను ప్రత్యర్థులు వెంటాడి. బైకుతో అడ్డగించి కళ్ళల్లో కారం చల్లి అతి కిరాతకంగా నరికి చంపారు. అప్పట్లో ఈ హత్య కేసు తీవ్ర సంచలనం రేకెత్తించింది. జిల్లా ఎస్పీ గంగాధర రావు నేరుగా మదనపల్లికి చేరుకుని దగ్గరుండి కేసును చేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ హత్య కేసును సవాలుగా తీసుకున్న టూ టౌన్ పోలీసులు డిఎస్పీ కేశప్ప నేత్రుత్వంలో బృందాలుగా ఏర్పడి హత్య జరిగిన గంటల వ్యవధిలోని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు., కేసు నమోదు అనంతరం తమదైన స్టైల్ లో వివిధ కోణాల్లో లోతుగా విచారణ చేపట్టారు. తీగ లాగితే డొంక కదిలినట్లు పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారంతో సీఐ మురళీకృష్ణ హత్య వెనక ఎవరెవరి హస్తముందో పట్టుబడిన నిందితుల ఇచ్చిన సమాచారంతో మరో పదిహేను మందిపై కేసు నమోదు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తమ బిడ్డ ప్రాణాలను అన్యాయంగా తీసేసారని మృతురాలి తల్లిదండ్రుల ఆరోపించడంతో పోలీసులు ఆ మచ్చని తుడిపేసుకోవడానికి నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారు. హత్యలో ఎవరెవరు పాల్గొన్నారో తీగ లాగితే డొంక కదిలినట్లు నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్లో చేర్చి ముందుకు పోతున్నారు. ఎఫ్ఐఆర్ లో ఉన్న పేర్ల ప్రకారం షేక్ ప్యారేజాన్, షేక్ సులేమాన్, షేక్ దాదా పీర్, షేక్ ఆయాజ్, ఫారూఖ్ అలీ, ఇస్మాయిల్, జాఫర్, గౌస్ పీర్, అహమ్మద్, మౌలా, దావూద్, ఇర్షాద్ బేగం ఫ్యామిలీ లో మరికొందరు ఉన్నారు. ఇందులో ఇప్పటికే ముగ్గురి నిందితులను పోలీసులు హత్య జరిగిన మరసటిరోజే అరెస్టుచేసి రిమాండ్ కు తరలించారు. ఈ హత్యలో సుమారు పదిహేను మంది హస్తం ఉన్నట్లు అనుమానించిన పోలీసులు హత్యకు గురైన రుక్సానా భర్త ఖదీర్ అహ్మద్ పై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం మరో ముగ్గురి అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ముఖ్యంగా హత్యకు సంబంధించి మరిన్ని ఆసక్తికర విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలస్తోంది. ఇందులో ఎవరి హస్తం ఉన్నా ఉపేక్షించేది లేదని అందరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని పోలీసులు మొదటి నుంచే చెబుతున్నట్లే కేసులో వున్న 15 మందినీ అరెస్టు చేస్తారా..? లేదా..? అన్నది వేసి చూడాల్సి ఉంది. కాగా ఈ హత్యకు మూల కారణం అయిన ఆయేషా పైన కేసు లేకపోవడం కొసమెరుపు...?

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్యాయత్నం

- రైతు పరిస్థితి విషమం...



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 6, మనం న్యూస్ : అప్పుల బాధ తాళలేక ఓ రైతు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆదివారం రామసముద్రం మండలంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి నియోజకవర్గంలోని రామసముద్రం మండలం చెంబకూరు పంచాయతీ, దిగువపల్లెకి చెందిన నీరిగట్టు గోపాల్ కుమారుడు నీరిగట్టు శ్రీనివాసులు(50) ఈ ఏడాది తన పొలంలో టమాటాతో పాటు వివిధ రకాల పంటలు సాగు చేయడానికి సుమారు రూ.6 లక్షలు స్థానిక వ్యాపారులతో పాటు బ్యాంకులలో అప్పులు చేశాడు. సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధరలేక ఆ సమయంలో తీవ్రంగా నష్టపోయాడు. అప్పులు తీర్చే మార్గం లేక రుణదాతలు ఒత్తిళ్ల అధికం కావడంతో తీవ్ర మనస్థాపం చెందాడు. జీవితంపై విరక్తి చెంది ఊరికి సమీపంలోని చెంబకూరు అడవిలోకి శనివారం రాత్రి వెళ్లి అక్కడ టమోటా చెట్లకు కొట్టడానికి ఉపయోగించే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పశువుల కాపర్లు ఆదివారం ఉదయం గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు 108 వాహనంలో రైతు శ్రీనివాసులను చికిత్స నిమిత్తం హుటా హుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు, మెరుగైన వైద్యం అందించినప్పటికీ అతని ఆరోగ్యం కుదుటపడక మరింత క్షీణించింది. మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. బాధిత రైతుకు భార్య లక్ష్మీదేవి ఒక కుమారుడు ఉన్నారు. ఘటనపై రామసముద్రం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎంతో శ్రీనివాస సేతు ప్రారంభిస్తాం

- ఎస్వీయూలో రహదారులపై అపోహలను తొలగించాం
- ఉప మేయర్ అభినయ్




తిరుపతి ప్రెస్ క్లబ్, ఆగస్టు 6, మనం న్యూస్ : తిరుపతి స్మార్ట్ సిటీగా మహానగరంగా రూపు దిద్దుకునే కోణంలో ఇప్పటికే 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మించామని అందులో భాగంగా ఎస్వీ యూలో అనుకున్న మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లలో ఎక్కువ శాతం వద్దన్నట్లు సంకేతాలు వచ్చిన ఒక రహదారి (ఆడిటో రియశీ రోడ్డును) ఊప సంహరించుకుని, మరో రెండు రోడ్లను ఎవ్వరికి, ఇబ్బంది లేని... నష్టం కలిగని మాస్టర్ ప్లాన్ రోడ్లను కార్పొరేషన్ నిధులతోనే తిరిగి ఆ నష్టాన్ని భర్తీ చేసే విధంగా ఎస్వీయూలో రెండు భారీ రోడ్లను భవిష్యత్తుకు బాటగా నిలిచే మాస్టర్ ప్లాన్ రోడ్లను అందరి ఆమోదంతో నిర్మించినట్లు .. కార్పొరేషన్ ఉపమేయర్ అభినయ్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో ఆదివారం మీడియా ముందు నగర కార్పొరేటర్లతో కలిసి ఉపమేయర్ మాట్లా డుతూ.. ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీనివాస సేతు ను రానున్న బ్రహ్మో త్సవాలలో సీఎం జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభి స్తామన్నారు. ముఖ్యంగా ఎస్వీయూ రహదారుల ప్లాన్లపై ప్రతిపక్షాలు రాజకీయ రగడ తేవడం బాధాకరమన్నారు. అయినా అందరినీ మెప్పించి, ఒప్పించి నేడు ఫైనల్‌గా రెండు రోడ్లను నిర్మిస్తున్నట్లు ... దీనివలన ఎటువంటి నష్టం కలగదని తెలియజేశారు. ఒకవేళ నష్టం కలిగితే కార్పొరేషన్ నిధులతోనే ఆ నష్టాన్ని భర్తీ చేసి, ఎస్వియు ప్రాంతాన్ని సుందరవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎస్వీయూ మాస్టర్ రోడ్లపై వచ్చిన అపోహలను సిపిఐ, సిపిఎం , జనసేన , కాంగ్రెస్ , బిజెపి పార్టీ ల ప్రధాన నాయకులతో చర్చించామని , వారు సానుకూలంగా స్పందించారని... ఇలా అందరిని మెప్పించి చివరిగా రెండు రోడ్లను నిర్మి స్తున్నట్లు తెలియజేశారు.

## గ్రామీణ ప్రజలను ఆకట్టుకున్న సైకిల్ ర్యాలీ...



రామకుప్పం, ఆగస్టు 6, మనం న్యూస్ : రామకుప్పం మండల పరిధిలో ఆదివారం టి. డి. పి అధ్యక్షుడు ఏ.ఆనందరెడ్డి,మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి,రాష్ట్రసెల్ ఉపాధ్యాక్షుడు మునస్వామి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సైకిల్ ర్యాలీ జరిగింది ఈ సందర్బంగా టి. డి. పి నేతలు మాట్లాడతూ రాష్ట్రంలో అన్నివర్గాల కష్టాలను తీర్చేది టీడీపీనే ఆన్నారు ఆదివారం రామకుప్పం మండలం బంధార్లపల్లి గొర్రిమాకులపల్లి పందాల మడుగు తండా పంచాయితీల్లో నిర్వహించిన సైకిల్ యాత్రలో నాలుగేళ్ల వైసిపి పాలనలో అవినీతి అరాచకం దౌర్జన్యం తప్ప జరిగిన అభివృద్ధి శున్యమన్నారు సమస్యలపై ప్రశ్నించిన వారికి సంక్షేమ పలాలను ఆపివేసి కక్ష సాధింపుకు పాల్పడుతుం దాన్నారు టిడిపి పాలనలో వివక్షతకు తావు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, మౌలిక వసతులు మెరుగు పడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసీపీ ప్రజాకంటక పాలనకు అంతం పలికే సమయం ఆసన్న మైందన్నరు. రాష్ట్ర ప్రజలంతా రానున్న ఎన్నికలలో టీడీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉరాన్నరు. టీడీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ భృతి, మహిల్లకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, పిల్లలందరికీ ఆర్ధిక సాయం, మహిళలకు నెల నెలా రు.1500 ఆర్థిక సాయం, రైతులకు రూ.20000 ఆర్థిక సాయం అందిస్తామన్నారు.కుప్పం నియోజకవర్గంలో అనూహ్య అభివృద్ధి చేసిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు లక్ష్య ఓట్లు మెజారిటీతో గెలిపించాలన్నారు .ఈ కార్యక్రమంల టి. డి. పి కుటుంబ సభ్యులు భూత్ కమిటీ క్లస్టర్ ఇన్ చార్జీలు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ దొనకొండ గంగమ్మ ఆలయ మహా కుంబాభిషేకం పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



పాకాల, ఆగస్ట్ 6, మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కె.ఒడ్డేపల్లి పంచాయతీలో వెలసిన శ్రీ దొనకొండ గంగమ్మ ఆలయం మహా కుంబాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది.స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి తీసుకు వచ్చిన పట్టు వస్త్రాలకు గ్రామస్తులు స్వాగతం పలికారు.అనంతరం ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు పూర్ణ కుంభంతో ఆలయంలోకి ఆహ్వానం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఆ తర్వాత అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందజేసి చివరగా ఆ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి లక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆదెనపల్లిలో ఎమ్మెల్యే దంపతులకు ఆత్మీయ విందు.. .అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులకు ఆదెనపల్లి గ్రామంలో ఆత్మీయ విందు అందించారు.ఎక్కడ ఉందో తెలియని తమ గ్రామానికి పంచాయతీని తీసుకుని వచ్చి అభివృద్ధి పనులను పరుగు పెట్టించినందుకు అక్కడి గ్రామస్తులు ఆనందంతో అల్పాహారం (విందు) ఏర్పాటు చేశారు. గ్రామ దేవతకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు వారిని సన్మానించారు. కులం, మతంపార్టీ అన్న తేడా లేకుండా అందరికి ఉపయోగపడే అభివృద్ధి పనులు చేయడం మాత్రమే తనకు తెలుసు అని అన్నారు. అతను కూడా తనలాగే అందరికీ మంచి చేస్తాడన్న నమ్మకం తనకు ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వై.ఎస్.ఆర్‌సీపీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా

- ఖర్చుకు వెనుకాడకుండా ప్రెస్ క్లబ్ ఆధునీకరణ
- ప్రెస్ క్లబ్ సొంత స్థలానికి సహకారం
- సొంత భవన నిర్మాణానికి ట్రస్ట్ నుంచి రూ.10 లక్షలు సహాయం
- చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి




తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో ఆదివారం మెగా హెల్త్ చెకప్ ఫ్రీ మెడికల్ క్యాంపును నిర్వహించారు. గుండె, రక్త సంబంధిత (రూ. 2,950 ఖరీదైన 42 రకాల) పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మెగా హెల్త్ చెకప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలతోపాటు జర్నలిస్టులంతా కూడా తనకు కుటుంబ సభ్యులేనని అన్నారు. ఖరీదైన వైద్య పరీక్షలను ఖచ్చితమైన ఫలితాలు వచ్చే ఆధునిక వైద్య పరికరాలతో హెల్త్ చెకప్పు ను నిర్వహించామన్నారు. ప్రెస్ క్లబ్ కు సొంత భవనం లేదని, ప్రస్తుత ప్రెస్ క్లబ్ రెనివేషన్ అవసరమని కమిటీ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర కోరారు. దీనిపై స్పందించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుత ప్రెస్ క్లబ్ ఆధునికరణకు ఖర్చుకు వెనుకాడకుండా అత్యాధునికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 30 ఏళ్ల చరిత్ర కలిగిన తిరుపతి ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం లేకపోవడం అన్యాయమ న్నారు. సొంత స్థలం సమకూర్చేందుకు సంపూర్ణ సహకారం అందిస్తా నని, ప్రెస్ క్లబ్ సొంత భవన నిర్మాణానికి తన ట్రస్ట్ నుంచి రూ. పదిలక్షల నిధిని అందిస్తానని ప్రకటించారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు ముందుకు వస్తే మండలానికో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బ్లడ్ రిపోరట్స్ రెండు రోజుల్లో వస్తుందని, దీనిపై వచ్చే ఆదివారం ప్రముఖ వైద్యులతో మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తామని చెప్పారు. మెడికల్ క్యాంపు సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజన సదుపాయాలను సమకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి లను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి బాలచంద్ర, ఉపాధ్యక్షులు విక్రమ్, జాయింట్ సెక్రటరీ ద్వారకానాథ్, దినేష్, ఈసీ మెంబర్స్ మహేష్, వరప్రసాద్, లావణ్య కుమార్, సంజీవి సునీల్, సీనియర్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకృష్ణ పీఠాధిపతి స్వామి అమృతానంద కన్నుమూశారు

తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: రామకృష్ణ ఆదేశానికి చెందిన సీనియర్ సన్యాసి స్వామి అమృతానందజీ తిరుపతిలోని మా రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో ఈ రోజు ఉదయం 6 గంటలకు కన్నుమూశారని మీకు తెలియజేయడానికి చింతిస్తున్నాము. ఈరోజు ఆదివారం 05-08-2023న లీలామహల్ సమీపంలోని హరిశ్చంద్ర శ్మశాన వాటికలో ఆయన భౌతికకాయం సాయంత్రం 6.00 గంటలకు చేరవేయబడుతుంది.

## వేట షూట్ మొదలవుతుంది

- నవతరం ప్రొడక్షన్స్ ఆఫీస్ ప్రారంభోత్సవ సందర్భంగాదర్శకులు రవికిరణ్ వెల్లడి




తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: తమ వేట మొదలైంది ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం షూటింగ్ సందర్భాన్ని పురస్కరి ంచుకొని... మా నవతరం సినీ ప్రొడక్షన్స్ నూతన కార్యాలయాన్ని అబ్బన్న కాలనీలోని , చిన్నారి ఆసుపత్రి వద్ద ప్రారంభించామని ... మీడియా మిత్రులకు ఆదివారం దర్శకులు రవి కిరణ్ వెల్లడించారు. కొత్త గా ప్రారంభించిన కార్యాలయంలో , విలేకరులతో డైరెక్టర్ రవి మాట్లాడుతూ... గతంలో తను తీసిన లవ్ టు ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్రం రాష్ట్రంలో 75 సెంటర్లలో విడుదలైందని తెలియజేశారు. వేట మొదలైంది చిత్రశీ రెండు కోట్ల బడ్జెట్ తో ప్లాన్ చేశామన్నారు. ప్రముఖ సినీ నటులు ఇందులో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారన్నారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారులుగా ముని , అర్చన రాయల్ శెట్టి తదితరులు నటిస్తున్నట్లు తెలియజేశారు. తిరుపతిలో పుట్టి పెరిగిన తనకు తిరుపతిలోని కళాకారులకు అవకాశాలు ఇవ్వాలనే.... నిశ్చయంతో తిరుపతి పరిసర ప్రాంతాలలోఈ చిత్ర సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో షార్ట్ ఫిలిం దర్శకులు రుద్ర , నటుడు కామెడీ శాస్త్రి , కెమెరామెన్ క్రిస్టఫర్ తదితరులతో పాటు సినీ పరిశ్రమ పై మక్కువ ఉన్నవారు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన



తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆగస్టు 7వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాధులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు.

## ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సిఐటియు సంతాపం



తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నది. ఆయన తనకళలతో ప్రజలను చైతన్య పరచడానికి కృషి చేశారు. అనేక దశాబ్దాల పాటు యువతనుఉర్రూతలూగించారు. జానపద కళారూపాలకు విప్లవ సాహిత్యాన్ని జోడించి ప్రజాసంస్కృతికి పట్టం కట్టారు. సామాజిక మార్పు కోసం తపన పడ్డారు. ఇందు కోసం నిర్బంధాన్ని అనుభవించారు. వారి మృతి అభ్యుదయ, సాహిత్య లోకానికి, ప్రజాఉద్యమాలకు తీరనిలోటు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతున్నాము.

## నగరపాలక సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐటీయూసీ నగర నాయకులు గోపీనాథ్ సత్యమూర్తి డిమాండ్






తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: ఆగస్టు 9నవిజయవాడలో జరిగే శ్రామిక గర్జనను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనవలసినదిగా.. ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా నాయకుల పిలుపూలీ దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, దేశ రక్షణ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ,క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ మోడీ సేవ్ ఇండియా పేరుతో ఈ దేశం నుంచి నరేంద్ర మోడీని తరిమి కొట్టాలని కోరుతూ ఆగస్టు 9న విజయవాడ నగరంలో పెద్ద ఎత్తున కార్మిక మహాగర్జన నిర్వహిస్తున్నామని ,గర్జనలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి విసి గోపినాథ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో కార్మికులకు ప్రజలకు అనేక ఇబ్బందులు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా సాధించిన చట్టాలను నేడు కార్పొరేట్లకు తొత్తులుగా మారుస్తూ ,ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారదత్తం చేస్తూ ,ఈ దేశ ఆర్థిక సంపదను వారికి దోచి పెడుతున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో పట్టుకొమ్మగా ఉన్న విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాలని వారు అన్నారు. స్కీం కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 చెల్లించాలని, దేశ వ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ,ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కేంద్ర సంస్థలలో 13 లక్షల ఖాళీ పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజుకు 600 చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు కోరారు. అసంఘటిత రంగ కార్మికులైన హమాలి, ఆటో ట్రాన్స్ పోర్ట్, భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని గత ఆరేళ్ల నుండి కేంద్ర బిజెపి ప్రభుత్వం ముందు కేంద్ర కార్మిక సంఘాలు పెట్టిన డిమాండ్లలో ఒక్కటి కూడా మోడీ ప్రభుత్వం పరిష్కరించలేదని, కాబట్టే ఆగస్టు 9వ తారీఖున క్విట్ ఇండియా స్ఫూర్తితో విజయవాడలో జరిగే మహా కార్మిక ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు, ఉద్యోగులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి సత్యమూర్తి సీనియర్ నాయకులు కే.మని ,దాసరి చంద్ర ,రమాదేవి, లతా రెడ్డి ,జై శంకర ,వాసు, చిరంజీవి, వినాయక ,ఈశ్వరయ్య తదితరనాయకులు నాయకులు పాల్గొన్నారు.

# అందరి అపోహల్ని అభినయ్ పోగొట్టారు

- మాస్టర్ ప్లాన్ రోడ్ల ప్రతిపాదనలపై ఎస్వీయూ టీచింగ్ అసోసియేషన్ సభ్యుల స్పష్టం




తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: ఎస్వీ యూనివర్సిటీ ప్రాంతంలో కార్పొరేషన్ వేయాలనుకుంటున్న మాస్టర్ ప్లాన్ రోడ్లను , వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలతో పాటు ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణలలో వాస్తవాలు లేవని ... కార్పొరేషన్ ఉప మేయర్ అభినయ రెడ్డి ఎస్వీ యూనివర్సిటీ ఉద్యోగులతో పాటు తమ టీచింగ్ అసోసియేషన్ కు కూడా మీటింగుల ద్వారా తెలియపరిచి .... ఎస్వీయూ కు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గ నాయకులు శ్రీనివాసరాజు, కిషోర్ , శివారెడ్డి , శ్రీనివాసులు , లతో పాటు వెంకటేష్ రెడ్డి ఇమామ్ లు స్పష్టం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియాతో వీరు మాట్లాడుతూ... ఎస్ వి యూ ప్రాంతం అభివృద్ధితోపాటు ఎంతోకాలంగా డ్రైనేజీ, తాగునీటి సమస్యలతో బాధపడుతున్న తమకు ఈ రెండు సమస్యలను మున్సిపల్ నిధులతో పరిష్కరిస్తానని, ఉప మేయర్ అభినయ్ హామీ ఇచ్చారని కొనియా డారు. అనుకున్న మూడు రోడ్లలో అందరూ వ్యతిరేకించిన ఆడిటోరియం వైపు ప్లాన్ చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్డును ఉపసంహరించుకుని , ఈ రోడ్డుకు బదులుగా శ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్స్ , గ్యాస్ గోడౌన్ వద్ద నుండి రహదారిని ప్లాన్ చేసినట్లు , ఎవరికి ఇబ్బంది లేకుండా కొంత నష్టం జరిగినా , దానిని తిరిగి నిర్మించే విధంగా కార్పొరేషన్ నిధులతో పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్గా మరోసారి కొనసాగడం అభినందనీ యమన్నారు. టీటీడీ నిధులతో ఎస్వీ యూనివర్సిటీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే, తద్వారా తమకు నిధులు మంజూరు అవుతాయని దీంతో ఆదర్శవంతమైన యూనివర్సిటీగా ఎస్వీయూ రూపుదిద్దుకుంటుందని భవిష్యత్తును గుర్తు చేశారు.

# వన్యకుల క్షేత్రియులు అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

- రాష్ట్ర అధ్యక్షుడు మునిరాజు....



రామకుప్పం, ఆగస్టు 6, మనం న్యూస్ : రామకుప్పం మండలం వీర్నమల గ్రామ పంచాయితీలో ఆదివారం రాష్ట్ర వన్యకుల క్షత్రియ సాధికార సమితి అధ్యక్షుడు జి.. మునిరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వన్యకుల క్షత్రియ సంఘం నాయకులు సమావేశం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షుడు మునిరాజు మాట్లాడతూ కుప్పం నియోజకవర్గాన్ని టి. డి. పి హయాంలో చంద్రబాబునాయుడు ఎంతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే కుప్పం పేరుని తెరపైకి తెచ్చారన్నారు విజన్ కల్గిన వ్యక్తిని రానున్న ఎన్నికల్లోనియోజకవర్గ ప్రజలు లక్ష్య ఓట్లు మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంతో ఉన్నారన్నారు నియోజకవర్గంలో లక్ష్య ఓటర్లలలో వన్యకుల క్షత్రియులకు ఉన్న 50 వేలుఓట్లుని చంద్రబాబునాయుడుకి ఓట్లు వేసి గెలిపించుకొనే బాధ్యత ఉందన్నారు వన్యకుల క్షత్రియులు అభివృద్ధి టి. డి. పితోనే సాధ్యమన్నారు అనంతరం పంచాయితీ వన్యకుల క్షత్రియ సంఘం అద్యక్షడుగా జెయి జనరల్ సెక్రెటరీగా సత్యన్న యూత్ అధ్యక్షడుగా ప్రభాకర్ ని ఎన్నుకొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాలుగు మండలాలు అధ్యక్షలు శ్రీనివాసన్ గోవింద్ ప్రకాష్ నాగేంద్ర లు మరియు సంఘం నాయకులు కులపెద్దలు పాల్గొన్నారు.

## నాసా అవార్డుల ప్రధానోత్సవం




మదనపల్లి, ఆగష్టు 6, మనం న్యూస్ : అమెరికాలోని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ వారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు నిర్వర్తించే కాంపిటీషన్లో ఈ సంవత్సరం శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రపంచ స్థాయితో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో దాదాపు 37 ప్రాజెక్టులు సొంతం చేసుకోవడం గర్వకారణమని సంస్థ ఏఎం సురేష్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు సైన్యపై ఆధారపడి వుందని, ఆ రకంగా ముందు కెళ్ళాలని, లాంటి గొప్ప సంస్థలలో ప్రాజెక్టులు చేయడం భవిష్యత్తుకు ఉపయోగకరం అని తెలిపారు. ఇందులో భాగంగా నాసాలో గెలుపొందిన విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గౌరవనీయులు శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రతి విద్యార్థి ఒక్కో శాస్త్రవేత్త కావాలని, అబ్దుల్ కలాం లాంటి గొప్పవారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అనిల్ కుమార్ కారు జి కోఆర్డినేటర్ బాలాజీ, సి- బ్యాచ్ ఇంచార్జ్ వెంకీ, నాసా ఇంచార్జులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి టిడిపిలోకి యువత వలసలు ప్రారంభం

- ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎల్ మహేష్ రాజు



చంద్రగిరి, ఆగస్టు 6, మనం న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వదిలి తెలుగుదేశం పార్టీలో చేరిన చంద్రగిరి స్థానిక పాతపేట రెడ్డి వీధికి చెందిన ఇద్దరు యువత నాయకులు ఆవులపల్లి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎల్ మహేష్ రాజు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులవర్తి నాని సమక్షంలో పార్టీలోనికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు విజన్ 2040 ప్రణాళికను మెర్చి టిడిపిలోకి చేరానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 2024 చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గెలుపే లక్ష్యంగా నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీకి నా శాయశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు.

## అడిషనల్ ఎస్పీని పరామర్శించిన చిత్తూరు ఎస్పీ



చిత్తూరు , ఆగస్టు 6, మనం న్యూస్ : పుంగనూరు ఘటనలో గాయపడిన అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ జి.నాగేశ్వరరావుని చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, ఐపిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎస్పీ మాట్లాడుతూ సంఘటన సమయంలో పోలీసులు చూపిన చొరవ పాటించిన సంయమనం ఎంతో గొప్పదని తెలిపారు. అడిషనల్ ఎస్పీని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

## ఘనంగా కిరణ్ రాయల్ జన్మదిన వేడుకలు



తిరుపతి, ఆగస్టు 6, మనం న్యూస్: జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఏసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ శుభాకాంక్షలు తెలియజేశారు..తిరుపతిలోని కిరణ్ నివాసం దగ్గర 41వ పుట్టినరోజు వేడుకలు కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉమ్మడిచిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ , తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, తెలుగుదేశం నాయకులు నరసింహ యాదవ్, మాజీ మీా సుగుణమ్మ,వూక విజయ కుమార్, పులిగోరు మురళి,మరియు బీజేపీ నాయకులు సైకం జయ చంద్ర రెడ్డి, భానుప్రకాశ్ రెడ్డి, కోలా ఆనంద్, సామంచి శ్రీనివాసులు, జనసేన నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు, అభిమానులు, తిరుపతిలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు, టీటీడీ సంఘాల ఉద్యోగస్తులు మరియు స్థానిక ప్రజలు పుష్పగుచ్చాలు , శాలువాలతో కిరణ్ రాయల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గద్దర్ మృతి పీడిత వర్గాలకు తీరని లోటు



శ్రీకాళహస్తి, ఆగస్టు 6, మనం న్యూస్ : ప్రజా గాయకుడు గద్దర్ మృతి పీడిత వర్గాలకు తీరని లోటని జననాట్యమండలి మాజీ సభ్యులు, ఆయన అభిమానులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఆదివారం ఒ ప్రకటన విడుదల చేశారు. హక్కులు హరించబడుతున్న సమాజానికి తన మాట, పాట ద్వారా అలుపెరుగని పోరాటం చేసిన విప్లవ వీరుడు గద్దర్ అన్నారు. గద్దర్ తుదిశ్వాస వరకు పీడిత వర్గాల విముక్తి కోసం పని చేశాడన్నారు. ఈ పోరాటంలో ఆయన ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గద్దర్ తన పాట ద్వారా పీడిత వర్గాలను విప్లవ బాట పట్టించారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాతో గద్దర్ విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా ఆయన అబిమానులు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కూడా గద్దర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన అకాల మరణం తమను తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన గద్దర్ అభిమానులు వలిపి శ్రీరాములు, గంధం కిషోర్, సుదర్శన్, పాదం శివన్న, శంకరరెడ్డి, మదన్, కృష్ణంరాజు తదితరులు ఉన్నారు. గద్దర్ కు వీరు విప్లవ జోహార్లు తెలియచేశారు.

# సొసైటీలలో తీసుకున్న రుణాలకు రుణమాఫీ వర్తించదు

- పెద్దాయన సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం, ఆగస్టు 6, మనం న్యూస్ : రైతులు సొసైటీ ల్లో తీసుకున్న రుణాలకు రుణ మాఫీ వర్తించదని వైసిపి నాయకులు పెద్దాయన ఎమ్మిగనూర్ ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వై సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కలుదేవకుంట సహకార సంఘం నూతన అధ్య క్షులు కె. రఘునాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారికి పుష్ప వర్షంతో డప్పు వాయిద్యాలతో మంగళ వాయి ద్యాలతో బాణా సంచా పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలో గజ మాలలతో శాలువలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కలుదేవకుంట గ్రామం లో రాఘవ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉందని ఆయన మార్గదర్శంలో ఈ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని తొలి అధ్యక్షులుగా ఆయనతో పాటు ఆయన సతీమణి కూడా సేవలు అందించి సొసైటీ అభివద్ధికి కషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన పెద్ద కుమారుడు రఘునాథ్ రెడ్డికి మళ్లీ సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. మాజీ చైర్మన్ వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ 70 శాతం రికవరీతో 20 కోట్ల టర్నోవర్ తో ఉందని దాన్ని 40 కోట్ల టర్నోవర్ కు తీసుకెళ్తామని నూతన అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి చెప్పడం సంతోషంగా ఉందని ఎస్వీ సుబ్బారెడ్డి కుటుంబ నుండి ఎస్వీ మోహన్ రెడ్డి సతీమణి చైర్మన్ గా ఉందని వారితో మాట్లాడి ఎక్కువ నిధులు తెచ్చేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు కూడా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినట్లైతే వడ్డీ కూడా తక్కువ పడుతుందని చెప్పారు. ఈ సారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసినపుడు సొసైటీ రుణాలకు పావలా వడ్డీ రుణాల గురించి ప్రస్తావిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని చిన్నతుంబలం సొసైటీకి జిల్లాలో రెండో స్థానం దక్కిందని ఈ సొసైటీ కూడా అదే మార్గంలో ఉండాలని సూచించారు. నియోజకవర్గ ప్రజల ఆశిస్సులతో మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మా కుటుంబం పై చూపిస్తున్న ఆదరణ మరు వలేనివని ఎప్పుడూ ప్రజా సేవకే అంకితమై రాంపురం రెడ్డి సోదరులు అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా వెంటనే తమదష్టికితీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి ,ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, మంత్రాలయం,మాలపల్లి, తిమ్మాపురం గ్రామాల సర్పంచులు తెల్లబండ్ల భీమయ్య సీతారామిరెడ్డి వీరారెడ్డి రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి కాంత రెడ్డి, యువ నాయకుడు విఖ్యాత్ రెడ్డి, మాలపల్లి గురురాజ స్వామి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు ,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచిన గద్దర్

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు



కర్నూలు ఆగస్టు 06 మనం న్యూస్ : ప్రజా గాయకుడు గద్దర్ మతి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారు ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చేరిన గద్దర్ చికిత్స పొందుతూ మతి చెందడం బాధాకరమని ఈ విషయాన్ని ఆయన కుమారుడు సూర్యం వెల్లడించారని గద్దర్ ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకున్నారని ఆయన 1949లో ఉమ్మడి మెదక్ జిల్లా తుప్రాన్ లో జన్మించారని తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన తన పాటలతో ఉద్యమాలకు ఊపు తీసుకొచ్చారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమాజ మార్పు కోసం దోపిడీలేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా జరిగిన ఉద్యమాలకు గొంతుకగా గద్దర్ తన జీవితాన్ని అంకితం చేసి ప్రజలను చైతన్య పరిచేందుకు నిరంతరం శ్రమించిన గొప్ప విప్లవ కళాకారుడని, ఆయన మరణం తీరనిలోటని గద్దర్ భౌతికంగా మరణించినా ఆయన పాటలు ప్రజల హదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఆయన మతికి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని సుధాకర్ బాబు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



పత్తికొండ ఆగస్టు 6, మనం న్యూస్ : స్నేహి తుల దినోత్సవాన్ని పత్తికొండలో ఆదివారం యువ స్పందన మిత్రబందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక సూరు రోడ్డులోని ఆర్టీడీఎస్ వద్ధాశ్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి వద్దులకు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా యువ స్పందన మిత్రబందం లక్ష్మన్న, తులశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ స్నే హితుల దినోత్సవం సందర్బంగా వద్దులతో తమ మిత్రులందరు కలిసి జరుపుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం రైతుల దినోత్సవం సందర్బంగా ఏదో ఒక కార్యక్రమం జరుపుతామని వారు వివరించారు. అనంతరం స్నేహితులు, వద్దులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్‌ను కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ స్పందన మిత్రబందం వెంకటేష్ నాయక్, మధుబాబు, రమేష్, ఇస్మాయిల్, ఆర్మీ రాజు, లక్ష్మీనారాయణ, జయకష్ణ, సూరి, బాషా పాల్గొన్నారు .

## చంద్రబాబు రాక్షస క్రీడను ఖండిస్తూ నంద్యాలలో వైసీపీ శ్రేణుల నిరసన



నంద్యాల ఆగస్ట్ 06, మనం న్యూస్: పుంగనూరులో తాజాగా చంద్రబాబునాయుడు నిర్వహించిన ప్రాజెక్ట్ ల పరిశీలన సందర్భంగా జరిగిన దమనకాండను రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో వైఎస్సార్సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ స్థానిక శ్రీనివాస సెంటర్ నందు చంద్రబాబు నాయుడు, టీడీపీ నాయకులు చేసిన దుర్మార్గపు చర్యలను నిరసిస్తూ చంద్రబాబు చర్యలను ఖండించారు. అనంతరం చంద్రబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రాష్ట్ర దశ్యకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖరరెడ్డి, మాజీ కౌన్సిలర్ అనీల్ అమతరాజ్, మైనార్టీ నాయకుడు గన్ని కరీం, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారం చేజిక్కించుకొనేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, పోలీసులపై దాడులకు పురికొల్పి తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్యలన్నారు. ఇటువంటి దుర్మార్గమైన చర్యలను ప్రజలు ఎన్నటికీ క్షమించరని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. చంద్రబాబు నాయుడు పుంగనూరులో చేసిన దమనకాండను ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఖండించకుండా వంతపాడుతున్నాడన్నారు. ఇటువంటి అసాంఘిక చర్యలు పవన్ కళ్యాణ్ కు కనబడటంలేదా అని ప్రశ్నించారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులపై మారణాయుధాలతో దాడులకు దిగడం అత్యంత దారుణం అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు తన కార్యకర్తలను ఉసిగొల్పి దాడులకు దిగడం, రాష్ట్రంలో అశాంతి నెలకొల్పి పబ్బంగడుపుకోవడానికే అని విమర్శించారు. ఇటువంటి చర్యలను రాష్ట్ర ప్రజలు సహించరని తగిన శాస్త్రి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు, వైసిపి రాష్ట్ర డైరెక్టర్లు వైసిపి నాయకులు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా

- సొసైటీ నూతన అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి



మంత్రాలయం, ఆగస్టు 6, మనం న్యూస్ : రాంపురం రెడ్డి సోదరుల సహకారంతో వ్యవసాయ పరపతి సంఘం అభివద్ధికి కషి చేస్తానని నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కె. రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కలుదేవకుంట గ్రామంలో ఉన్న కలుదేవకుంట వ్యవసాయ పరపతి సంఘం నూతన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1950 లో కలుదేవకుంట సొసైటీ మా తండ్రి గారైన కె. రాఘవరెడ్డి అధ్యక్షులుగా కేవలం 50 వేలతో ప్రారంభమై నేడు సుమారు 20 కోట్ల రూపాయల టర్నోవర్తో నడుస్తుందని దీన్ని 40 కోట్ల టర్నోవర్ కు తీసుకుని వెళ్తానని తెలిపారు. 11 గ్రామాల రైతుల అనుసంధానంతో ఏర్పాటు చేసిన ఈ సొసైటీని మాజీ చైర్మన్ వెంకటరెడ్డి 11 సంవత్సరాలుగా సేవలు అందించి సొసైటీ అభివద్ధికి కషి చేశారని కొనియాడారు. రైతులు తాము తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘాల అభివద్ధికి సహకరించాలని కోరారు. ప్రస్తుతం 70 శాతం రికవరీ ఉందని దాన్ని 90 శాతం రికవరీతో మరింత అభివద్ధికి కషి చేస్తానని ఎప్పుడూ సహకరించిన విధంగా రానున్న రోజుల్లో కూడా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పెద్దాయన సీతారామిరెడ్డి సహకారం అందించి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి ఎక్కువ నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన రఘునాథ్ రెడ్డి కి సొసైటీ సిఇఓ వెంకటేశ్వర్లు సిబ్బందితో పాటు స్నేహితులు శ్రేయోభిలాషులు శాలువలతో పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మేకల మందపై చిరుత దాడి.. మేక మృతి

- పంజా విసురుతున్న చిరుతలు
- వరుస దాడులతో బెంబేలెత్తిన మేకల , పశువుల కాపరులు



కోసిగి,ఆగస్టు (మనం న్యూస్) : కోసిగి శివార్లలో ఉన్న మేదర న్న గట్టు దగ్గర మేకల మంద పై చిరుతపులి దాడి చేయడంతో కోసి గికి చెందిన మేకల కాపరి దుర్నిగేని రాజు మేక మతి చెందింది. శని వారం నాడు అర్ధరాత్రి మేకల మందపై దాడిచేసి కొండ మీదికి తీసుకెళ్లి తింటుండగా, అది గమనించిన మేకలు కాపర్లు కుక్కల సహాయంతో కట్టెలు తీసుకెళ్లి అరుపులు, కేకలు వేసుకుంటూ తరమడంతో వదలి వెళ్లినట్లు తెలిపారు. కోసిగిలో ప్రతినిత్యం రెండు, మూడు రోజులకొకసారి ఎక్కడో ఒక చోట చిరుతపులులు దాడులు జరుగుతూనే ఉన్నాయి.ఫారెస్ట్ అధికారులు మాత్రం చిరుత పులులు బంధించి తీసుకెళ్లేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికే చిరుతపులు లు లెక్కలేనన్ని దాడులు చేసినా వాటిని బంధించేందుకు చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని ప్రజలు అంటున్నారు .కోసిగి మండలంలో చిరుతపులుల వల్ల కంటిమీద కునుకు లేకుండా ప్రజలు జీవిస్తున్నారు. అయిన అధికారులకు పట్టదని మేకల కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కోసిగి తోపాటు మండల పరిదిలోని, పలుగ్రామాల లో చిరుతపులు లు స్థావరాలు ఏర్పరచుకొని ప్రతినిత్యం కొండలలో నే తిరుగుతూవుంటాయి. మేకల, గొర్రెల కాపరులు మేపడనికి కొండ లకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోసిగి మండలంలో జనవాసాల మధ్య తిరుగుతున్న చిరుతపులుల ను బంధించి జూకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

## అఘాయిత్యానికి పాల్పడిన దుర్మార్గులను ఉరి తీయాలి



పత్తికొండ ఆగస్టు 6 మనం న్యూస్ : మణి పూర్ రాష్ట్రంలో క్రైస్తవుల దళిత మహిళల ను నగ్నంగా రోడ్లపై ఊరేగించి ప్రాణాలు తీ సిన దుర్మార్గాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉరితీయాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశారు ఆదివారం పత్తికొండ పట్ట ణంలో ఉన్న క్రైస్తవ ముస్లిం బీసీల బడుగు బలహీన వర్గాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆ ర్ సర్కిల్ నుండి పురవీధుల గుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాస్టర్ల అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు ముద్దు రంగన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు.ఎం ఎస్ పి పార్టీ జిల్లా కో కన్వీనర్ సుభాష్ చంద్రబో స్.సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డ య్యలు హాజరై ఆనంతరం వారు మాట్లాడు తూ దేశంలో రోజురోజుకు మహిళలపై దారుణానికి ఒడిగడుతున్న దుర్మార్గులు పెరిగి పోతున్నారని అలాంటి వారి పట్ల కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ నాయకులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్లనే మణిపూర్ రా ష్ట్రంలో దళిత క్రైస్తవుల మహిళలను రోడ్ల పై అర్ధనగ్నంగా ఊరేగించి ప్రాణాలు బలి తీశారని అన్నారు.ఈ దుర్మారానికి పాల్పడి న వారిని కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు గు ర్తించకపోవడం ఏమిటని వారు అన్నారు కేంద్ర ప్రభుత్వం అలాంటి వారి పట్ల చొరవ తీసుకోవడంతో ఇంకా ఇలాంటి ఘటనలు జరుగుతాయని వాపోయారు తక్షణమే అఘాయిత్యానికి పాల్పడిన దుర్మార్గులను రోడ్ల పైనే ఉరితీసి బాధితులకు న్యాయం చే కూర్చాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో అన్ని వర్గాల ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉ ద్యమాలు ఉధతం చేస్తామని కేంద్ర ప్రభు త్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఐసిసిపి రాష్ట్ర అధ్యక్షులు కోటమ లగే ఆనంద్ సిపిఐ మండల కార్యదర్శి రాజ్ సాహెబ్. ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటే శు. పులికొండ.రవి.పాస్టర్లు రాంబాబు.జా ను.సూర్ రాజు. డానియేలు.జొన్నగిరి రాజు.సునీలు.వివిధ సంగాల క్రైస్తవ మహి ళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరిగా పోటీ చేసే ధైర్యం చంద్రబాబుకు లేదు

- పుంగనూరు ఘటనపై ఎమ్మెల్యే రోడ్డుపై నిరసన



మంత్రాలయం, ఆగస్టు 5 మనం న్యూస్ : నారా చంద్రబాబునాయుడు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదని, ఏదో పార్టీతో పొత్తు పెట్టుకుంటే తప్ప అధికారంలోకి రాలేరని మం త్రాలయం ఎమ్మెల్యే వైబాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం కలు దేవకుంట గ్రామంలో చిత్తూరు జిల్లా పుంగనూరు ఘటన పై ఎమ్మెల్యే వైబాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడనని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ఏదీ సూటిగా చెయ్యడని రూట్ మ్యాప్ ను కాదని పర్యటించి గొడవలు సష్టించారని విమర్శించారు. నాడు ముఖ్యమంత్రిగా నేరుగా కాలేక ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. అధికారం ఉండగా ఏమి చేయలేని చంద్రబాబు ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రాజెక్టుల పరిశీలనతో తన అక్కసు వెళ్లగక్కడమే కాకుండా ఇలాంటి ట్రిక్కులు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేసే ధైర్యం కూడా లేదన్నారు. 2014 ఎన్నికల్లో బిజెపితో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారని రానున్న 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో పొత్తు పెట్టుకుంటారని తెలిపారు. మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సింగిల్ గా బరిలోకి దిగి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, కల్లుదేవకుంట వైకాపా నాయకులు విఖ్యాత్ రెడ్డి, మాలపల్లి గుర్రాజు స్వామి, వివిధ మండలాల నాయకులు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కవాత్

- ర్యాలీలో పాల్గొన్న డిఎస్పి శ్రీనివాసరెడ్డి
- ప్రజలకు ధైర్యం నింపడానికే ఈ కవాత్
- సీఐ మురళీమోహన్



పత్తికొండ ఆగస్టు6మనం న్యూస్: సమస్యాత్మక ప్రాంతాలలో గ్రామాలలో నివసించే ప్రజలకు మనోధైర్యం నింపడానికి ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్ నుండి సీఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కవాత్ ర్యాలీలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ ఎస్పీ టిబి బగెల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి తేర్ బజార్,నాలుగు స్తంభాల కూ డలి అంబేద్కర్ సర్కిల్ స్థానిక పోలీస్ స్టేష న్ వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామాలలో ప్రజలు విచ్చిన్న శక్తులకు భయపడకుండా ఉండేందుకు ప్రజలలో ధైర్యం నింపేందుకే రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రత్యేక దళంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి



మంత్రాలయం, ఆగస్టు 6, మనం న్యూస్ : మండల పరిధిలోని కలుదేవకుంట గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని దాని పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆదివారం సొసైటీ అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఏళ్ల నాటి చిన్న పైపు లైన్ వల్ల కలుదేవకుంట, చిలుకలడోన గ్రామాలకు నీటి సమస్య ఉందని, సుమారు కోటి రూపాయల వ్యయంతో ఈ సమస్య పరిష్కారానికి కషి చేయాల్సి వస్తుందని తెలిపారు. కౌతాళం మండలం ఎరిగేర గ్రామంలో ఇదే పరిస్థితి ఉండేదని ప్రస్తుతం సమస్యను పరిష్కరించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయంతో ప్రత్యేక పైపు లైన్ ద్వారా త్వరలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కషి చేస్తానని చెప్పారు.

## ఘనంగా ఫ్రెండ్స్‌షిప్ డే వేడుకలు

హోలగుంద, ఆగస్టు 06, మనంన్యూస్: స్నేహితుల దినోత్సవాన్ని పు రస్కరించుకుని 2000వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసు కున్న స్నేహితులు ఆదివారం ఒక చోట చేరారు. చిన్ననాటి తీపి జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులంతా కలిసి కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు.మండలంలో ఆదివారం ఫ్రెండ్స్ షిప్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులంతా కలిసి కేక్ను కట్ చేసుకుని ఒకరికొకరు పంచుకోని ఫ్రెండ్షిప్ డే శుభాకాం క్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒకే చోట చెరుకుని కలిసి మెలిసి వేడుకలను జరుపుకున్నారు. ఆనందంతో పాలు పంచు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కష్ట సుఖాల తోడుండే వాడే స్నేహితుడని. స్నేహం ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహబందం సభ్యులు వీరభద్ర, ప్రమోద్, ఏజెం ట్ నాగరాజు, జాకీర్, నబీ, నాగరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో న్నాహ్యట మాజీ సర్పంచ్ వీరభద్ర, పిట్టెసిస్టెంట్ మంజునాథ్, పోటో రమేష్, నబీరసూల్, దేవన్న, కాళిదాస్, నాగరాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

కర్నూలు, ఆగస్ట్ 06, మనం న్యూస్ : తమ న్యాయమైన డిమాం డ్లు పరిష్కరించాలని కోరుతూ తిరుపతిలో ఆందోళన చేయడానికి బయలుదేరుతున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సి.ఐ.టి.యు) నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు ఖండించారు గత సంవ త్సర కాలంగా ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్స్ కోసం పోరాడుతున్నారని డిమాండ్సను పరిష్కరించకపోగా వారిని కించ పరచే విధంగా కామెంట్లు చేయడం పట్ల మనో భావాలు దెబ్బతిన్న కాంట్రాక్టు ఉద్యోగులు మరియు రెగ్యులర్ ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమైతే అరెస్టు చేయడం తగదని వారన్నారు కార్మికులను అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేసి పోరాటాలను ఉద్యమాలను ఆపలేరని ఆయన తెలిపారు ఎంత పెద్ద ఎత్తున పోలీసులు కార్మికులపై ఒత్తిడి తీసుకొని వస్తే అంత పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ఆయన అన్నారు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు 45% ఫిట్మెంట్ అమలు చేయాలని. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండుతో ఆందోళన చేస్తున్న విద్యుత్తు ఉద్యోగులను అలిచివేయాలనుకోవడం అనాగరికమైన చర్య అని ఆయన తెలిపారు ఉత్తరప్రదేశ్, రాష్ట్రాలలో విద్యుత్ ఉద్యోగులు ఉద్యమించి ప్రైవేటీక రణను తిప్పి కొట్టారని అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ లో కూడా విద్యుత్తు ఉద్యోగులు ఉద్యమాలకు సిద్ధమవుతారని ఆయన తెలిపారు విద్యుత్ ఉద్యోగులు చేసే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు సిఐటి యువారికి అండగా ఉండి ఆందోళనలో భాగం పంచుకుంటుందని తెలిపారు.

# కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి శంకుస్థాపన



- కర్నూలు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్





కర్నూలు, ఆగస్టు, 06, మనం న్యూస్: అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ పునరాభివద్ధికి కర్నూలు రైల్వే స్టేషన్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు శంకుస్థాపన చేయడం జరిగిందని కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ లో అమత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్లు (భారతీయ రైల్వేల అంతటా) పునరాభివద్ధిలో భాగంగా కర్నూలు రైల్వే స్టేషన్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు శంకు స్థాపన చేశారు. కర్నూలు రైల్వే స్టేషన్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు శాసనసభ్యులు హాఫిజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య, రైల్వే శాఖ సీనియర్ డిఎన్సి లైన్స్ అనిల్ కుమార్, రైల్వే శాఖ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ అమత్ భారత్ స్టేషన్ పథకం కింద మన కర్నూలు సిటీ ఎంపిక కావడం చాలా సంతోష మన్నారు. దక్షిణాది రాష్ట్రాలను హైదరాబాదుతో అనుసంధానం చేస్తున్న ముఖ్యమైన మార్గాలలో ఉన్న కర్నూలు నగర ప్రజల సౌకర్యార్థం దాదాపుగా రూ.42.62 కోట్ల వ్యయముతో ''అమత్ భారత్ స్టేషన్'' పథకం కింద అభివద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైంది అని అన్నారు. భారతదేశంలో రైల్వే వ్యవస్థ అతి పెద్ద వ్యవస్థని ఈ వ్యవస్థను రక్షించుకోవడంలో హక్కులతో పాటు మనకు కూడా కొన్ని బాధ్యతలు ఉంటాయని అన్నారు. రైల్లో ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు టికెట్ కొనాలని, రైల్వే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఉద్యమాల సమయంలో రైల్వే ఆస్తులకు నష్టం కలవకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అన్నారు. ముఖ్యంగా కర్నూలు పట్టణం నుండి మచిలీపట్నంకు వెళ్లే ట్రైన్ ను పునరుద్ధించాలని అలాగే ఈ ట్రైన్ మూడు రోజులకు ఒకసారి కాకుండ ప్రతిరోజు వెళ్ళేలా చూడాలని, కర్నూలు నుండి విజయ వాడకు రోడ్డు మార్గం సరిగా లేనందున ప్రజానికం రైల్వే ప్రయాణంపై ముగ్గు చూపుతారు కావున ప్రతిరోజు కర్నూలు నుండి విజయవాడకు రైలను నడపాలని, ఈ రైల్వే స్టేషన్ కు ఫిట్ లెన్స్ ఏర్పాటు చేయాలని, వర్క్ షాప్ కూడ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను ఎంపీ కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మన కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ దాదాపు 43 కోట్ల రూపాయల వ్యయంతో రీ మోడలేషన్ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ నిధులను మంజూరు చేయించడంలో మన స్థానిక పార్లమెంట్ సభ్యుల కషి ఎంత గానో ఉందన్నారు, అందుకు మన ఎంపీ కి ధన్యవాదాలు తెలుపుకోవా లన్నారు. కర్నూలు శాసనసభ్యుడు హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ మన ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అగుట చేత పేద ప్రజలు తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే సౌకర్యం ఒక రైలు ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈరోజు ''అమత్ భారత్ స్టేషన్'' పథకం లో భాగంగా కర్నూలు ఎంపిక చేసి మన రైల్వే స్టేషన్ ను పునరుద్దీకరణ చేస్తున్నందుకు గౌరవ ప్రధానమంత్రి వర్యులకు, రైల్వే శాఖ మంత్రి వర్యులకు, మన ఎంపీకి మనం కతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ కర్నూలు నగరానికి రైల్వే శాఖ తలమాణికం లాంటిదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ మందిని సుదూర ప్రాంతాలకు చర్చేది ఒక రైలు మార్గమే అన్నారు. అలాంటి రైల్వే లైన్లను అభివద్ధి చేయడం అందులో కర్నూలును ఎంపిక చేసినందుకు మన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మన జిల్లా వెనకబడిన ప్రాంతం అగుట చేత మన జిల్లా నుండి ఇంకా కొత్త రైళ్లను నడపాలని కర్నూల్ నుండి ఓర్వకల్లు, పాణ్యం మీందుగ నంద్యాల కు ఒక ట్రైను, కర్నూలు నుండి శ్రీశైలం, మార్కాపురానికి ఒక ట్రైను, కర్నూలు నుండి మంత్రాలయానికి కూడా ఒక ట్రైన్ వేస్తే బాగుంటుందని, రైల్వే అధికా రులకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి రాఘవేంద్ర, ఎన్సిసి కర్నూలు, నగర డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, స్టేషన్ మేనే జర్ సుంకన్న, రైల్వే స్టేషన్ సిబ్బంది, జిల్లా అధికారులు, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, ప్రజా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతిని ధులు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అంశాన్ని చేర్చాలి

- ఫేషియల్ యాప్ ప్రామాణికం కాదు
- ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయడం సరైన విధానం కాదు
- ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హదయ రాజు



నంద్యాల ఆగస్టు 6 (మనం న్యూస్) : 2022 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ను 26 జిల్లాలుగా పునర్విభజన చేసిన నేపథ్యంలో ఇప్పటికే ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులు 1975 కు సవరణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తుందని, ,ఇందులో ప్రధానంగా మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతీరాజ్, ప్రభుత్వ యాజ మాన్యాలోని ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రతిపాదనను చేర్చాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి హదయ రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి. మాధవస్వామి అధ్యక్షతన ఇటీవల పదోన్నతులు పొందిన ఏపిటిఎఫ్ కార్యకర్తలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు హదయ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల క్యాడర్లను లోకల్ క్యాడర్ గా ఆర్గనైజ్ చేయడం వలన వారికి సమానమైన పదోన్నతులు మరియు సౌకర్యాలు పొందడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. 12వ పిఆర్సి కమిషనర్ నియామకం జరిగినప్పటికీ నేటికీ అమల్లోకి రాలేదని , 11వ పి ఆర్ సి లో జరిగిన అనేక అసమానతలను సవరిం చాలని, శాస్త్రీయ పద్ధతిలో పే స్కేల్స్, ఐ.ఆర్, ఫిట్మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లుల ను, పిఎఫ్, ఏపీ జిఎల్ఐ లోన్‌లను తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఫేషియల్ యాప్ పని చేయకపోయినా 9 గంటల లోపే ఉపాధ్యాయులు ఆన్ లైన్ లో హాజరు నమోదు చేయాలనే కక్షపూరితమైన, ఒత్తిడికి గురి చేసే కమాండ్ కంట్రోల్ ఆదేశాలు సరికాదని, అనేక ప్రాంతాల్లో నెట్వర్క్ సౌకర్యం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవు తున్నారని, సమయానికన్నా ముందే పాఠశాలకు వెళ్లిన నెట్వర్క్, సర్వర్ సమస్య వల్ల ఆన్లైన్ హాజరు ఆలస్యంగా పడుతు న్నదని, సమయపాలన అనేది అక్కడే ఉన్న ప్రధానోపాధ్యాయులు భౌతికమైన హాజరుపట్టిలో నమోదు చేసే సమయాన్ని పరిగణలోకి తీసుకునేలా చర్యలు ఉండాలే తప్ప భయాందోళనకు గురి చేయరాదని ఆయన ప్రభుత్వాన్ని కోరా రు. రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు మాట్లా డుతూ ఇటీవల జరి గిన బదిలీలలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి. హదయ రాజు గారు కర్నూలు జిల్లా నుండి నంద్యాల జిల్లాకు బదిలీపై రావడం సంతోషించదగిన విషయమని అన్నారు .పదోన్నతి పొందిన కార్యకర్తలు విద్యాభివద్ధికి, ఏపీటీఎఫ్ సంఘ అభివద్ధికి కషి చేయాలని వారిని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు జి. హదయ రాజు , ప్రధానోపాధ్యాయులు వి.పి. శ్రీనివా సులు , జె. రాజేంద్ర ప్రసాద్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఎం. స్వామి నాథం, శ్రీరాములు, మల్లెల పుల్లయ్య, కె. భగవాన్, ఎం. వెంకట రాముడు, పి. సుబ్బరాయుడు తదితరులు సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు, ఎం. మధుసూదన్ రావు, లింగమయ్య, మానపాటి రవి, నగిరి వెంకటేశ్వర్లు, గోపాల్ రావు, వెంకటకష్ణుడు, మద్దిలేటి, పోలియా, నాయక్ గోవర్ధన్, రవికుమార్ , రాజ్ కుమార్, ఓబులేసు, గోవింద నాయక్, హరికష్ణ, రవీంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సృష్టించిన విధ్వంసకాండ సిగ్గుచేటు

- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి





క్రిష్ణగిరి, ఆగస్టు 06, (మనం న్యూస్): మూడురోజుల కిందట పుంగనూరులో చంద్రబాబు సష్టించిన విధ్వంసకాండ చాలా సిగ్గుచేటైన విషయమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. పుంగనూరులో చంద్రబాబు వైఖరిని వ్యతి రేకిస్తూ తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంతో పాటు పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసు లపై దాడికి ఉసిగొల్పడం, పోలీసుల వాహనాలు తగలబెట్టడం వంటి దుర్ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చన్నారు. ప్రాజెక్టుల సందర్శన పేరిట చేస్తున్న పర్యటనలో చంద్రబాబువి ఆద్యంతం హింసను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అంతే కాకుండా పులివెందులలో బరి తెగించిన చంద్రబాబు మాటలు చేసిన వ్యాఖ్యలు ఆయన ఉద్దేశాన్ని చెప్పకనే చెబుతున్నాయన్నారు. అడ్డు అదుపు లేకుండా మాట్లాడి కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలు, ఘర్షణలు ,అల్లర్లు లేపి విధ్వంసం సష్టించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యన్నారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబునాయుడు పదే ,పదే రెచ్చగొట్టడంతో అక్కడ ఉన్న టిడిపి శ్రేణులు ఎంత భయానక వాతవరణం సష్టించారో , ఎలాంటి రాక్షస చర్యలకు తెగబడ్డారో చెప్పడానికి జరిగిన సంఘటన కారణమన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవస్థానానికి రూ.40 వేల కుర్చీల విరాళం



మహానంది, ఆగస్టు 6, మనం న్యూస్: శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల దేవస్థానానికి రూ.40 వేల కుర్చీలు విరాళంగా అందాయి. ఈ విషయాన్ని ఆ దేవస్థానం చైర్మన్ కొమ్మా మహేశ్వర రెడ్డి, ఈ.ఓ చంద్రశేఖర రెడ్డిలు తెలిపారు. ఆదివారం మహానంది గ్రామా నికి చెందిన భూమా కష్ణమూర్తి కుమారులు సుబ్బరామయ్య, శంకరయ్య,హరినాద్ బాబు, మహేష్ బాబులు భక్తులకోసం 50 నీల్ కమల్ కుర్చీలను అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. దేవస్థానం అభివద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు కోరారు.

# కుల,మతాలకు అతీతమైన పార్టీ కాంగ్రెస్





- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు యం.సుధాకర్‌బాబు

కర్నూలు ఆగస్ట్ 06 మనం న్యూస్: అన్ని కులాలకు, మతాలకు అతీతమైన పార్టీ కాంగ్రెస్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ బి సి జిల్లా చైర్మన్ ఎం కాసింవలి గారి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ అనుబంధ సంస్థలు పార్టీ కోసం పనిచేస్తున్నాయని అన్ని అనుబంధ సంఘాలు సమన్వయంతో పార్టీ శ్రేయస్సు కోసం పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సర్వ మతాల సమ్మేళనం అని జగన్మోహన్ రెడ్డి పార్టీ, చంద్రబాబు పార్టీ, పవన్ కళ్యాణ్ పార్టీలు వారి వారి సామాజిక వర్గాల పార్టీలని, బిజెపి పార్టీ హిందుత్వ పార్టీ అని ముస్లింలు, క్రిస్టియన్లు, ఎస్సీ, ఎస్టీలు వారికి అవసరం లేదని బిజెపి పాలిత రాష్ట్రాలలో ఆ కులాలపై దాడులు జరుగుతున్న అక్కడి ప్రభు త్వాలు పట్టించుకోవడం లేదని అన్ని కులాలను మతాలను ఆదరించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మీ నాయకత్వాన్ని పెంచుకొని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మీరు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మీ ప్రాంతాల్లో పని చేయాలని కొద్ది రోజుల తర్వాత మీ ప్రాంతాల్లోనే మీరు కాంగ్రెస్ సమావేశాలు ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదగాలని కోరుచున్నానని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ కోఆర్డినేటర్ దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ అను బంధ సంస్థలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆదేశాల మేరకు పని చేయాలని నేడు పదవులు తీసుకున్న వారు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కషి చేయాలని తెలియజేశారు. అనంతరం డిసిసి ప్రధాన కార్యదర్శి కే సత్య నారాయణ గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శిక్షణ తర గతులు అవసరమని మహిళలకు శిక్షణ తరగతులు పూర్తయినవని అనం తరం కార్యకర్తలకు శిక్షణ తరగతులు అవసరమని రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ప్రతి కార్య కర్త ఆశయమని తెలియజేశారు. అనంతరం జిల్లా ఓబీసీ చైర్మన్ కాసింవలి మాట్లాడుతూ కర్నూలు జిల్లా నందలి నియోజకవర్గాల వారిగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగురు రాజు గారి మరియు రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారి సూచన మేరకు కొత్త కమిటీలు నియమిం చామని వారు కర్నూల్ సిటీ ఓ ఓబీసీ సెల్ చైర్మన్ ఎం దేవకుమార్, కర్నూలు తాలూకా ఓబీసీ సెల్ చైర్మన్ జి సాయి భార్గవి, ఆదోని నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ ఎం బసవరాజు, ఆలూరు నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ సి మంగయ్య, పత్తికొండ నియోజకవర్గ ఓబిసి సెల్ చైర్మన్ ఏ నాగార్జున యాదవ్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ యు రాజ్ కుమార్, కోడుమూరు నియోజకవర్గ ఓబీసీ సెల్ చైర్మన్ ఎం కె తిరుపాల్, వీరందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కషిచేసి వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడమే లక్ష్యం గా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, ఆదోని ఇన్చార్జి దేవిశెట్టి ప్రకాష్ డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్యనారా యణ గుప్త, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి హెచ్ బజారన్న, ఓబీసీ జిల్లా చైర్మన్ ఎం ఖాసిం వలి, కోడుమూరు ఇన్చార్జ్ దామోదరం రాధాకష్ణ, మైనారిటీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యూ సత్య రాజు, డాక్టర్ సెల్ చైర్మన్ అమరేంద్ర రెడ్డి, సేవాదళ్ మహిళా జిల్లా అధ్యక్షు రాలు ఏ వెంకట సుజా త, డాక్యుమెంటరీ అసోసియేషన్ చైర్మన్ చంద్ర శేఖర్, కాంగ్రెస్ కార్యదర్శి ఎజాస్ లాజరస్ జిల్లా మైనార్టీ సెల్ వశీ భాష కాంగ్రెస్ నాయకులు సాంబశివుడు శివానంద్ బి సుబ్రహ్మణ్యం నాగ శేషు విక్టర్ హరి ఐ ఎన్ టి యు సి నాయకులు జేమ్స్ ఆనందం వెంకటేశ్వర్లు బిటి స్వామి మహిళా కాంగ్రెస్ నాయకులు ఎల్లమ్మ కేవీ లక్ష్మి మద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రశ్నించాలి

- ఆ దిశగా చైతన్యవంతులు కావాలి
- మహా పాదయాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కే.ప్రభాకర్ రెడ్డి



కర్నూలు ఆగస్ట్ 6, మనం న్యూస్ : సమస్యలపై పాలకులను ప్రజలు ప్రశ్నించాలని, ఆ విధంగా చైతన్యవంతులు కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివద్ధికి సీపీఎం చేపట్టిన మహా పాదయాత్ర ఐదో రోజు గూడూరు మండలం కే.నాగలాపురంలో ప్రారంభమై పర్ల, సల్కాపురం మీదుగా పెద్దపాడు వరకు సాగింది. ఈ సందర్భంగా పర్లలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో కే.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివద్ధి కోసం సీపీఎం కంకణం కట్టుకుందన్నారు. అనేక మంది పాదయాత్రలు చేశారని, వాటికి, ఈ సీపీఎం పాదయాత్రకు తేడా ఉందని తెలిపారు. వాళ్ళు అధికారం కోసం పాదయాత్ర చేశారని, సీపీఎం జిల్లా అభివద్ధి కోసం పాదయాత్ర చేస్తోందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు చేపట్టాలని, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఈ పాదయాత్ర చేస్తున్నా మన్నారు. రైతులు, యువత, ప్రజల కోసం ఈ పాదయాత్ర అన్నారు. ఎల్లెల్సి కాలువకు నీళ్ళు రాకుండా పోయే పరిస్థితి వచ్చిందని, ప్రత్యా మ్నాయాల గురించి పాలకులకు పట్టడం లేదని అన్నారు. రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టడం లేదని, అందుకే కర్నూలు జిల్లా అభివద్ధికి నోచడం లేదని తెలిపారు. జిల్లా సమగ్ర అభివద్ధికి నాయకులు ఏం చేస్తారో ప్రజలు ప్రశ్నించాలన్నారు. రాబోయే కాలంలో జిల్లా సమగ్ర అభివద్ధి కోసం పోరాడాలని, ప్రజల కోసం ఆలోచించే నాయకులను కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రకు ప్రజలు మద్దతు తెలపాలని, సోమవారం నిర్వహించే మహా ధర్నాలో పాల్గొనాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పర్ల గ్రామంలో పూడ్చడానికి స్మశాన వాటిక లేకపోవడం దారుణమన్నారు. స్మశాన వాటికకు స్థలం కేటాయించడానికి ప్రభుత్వానికి చేత కాదా అని ప్రశ్నించారు. ఈ సమస్యపై రాబోయే రోజుల్లో కలిసి కట్టుగా పోరాటం సాగించాలన్నారు. జిల్లాలో తక్షణమే ప్రాజెక్టులు కట్టాలని, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రా భివద్ధికి రూ.10వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో సీపీఎం జిల్లా నాయకులు పి.ఎస్.రాధాకష్ణ, రామకష్ణ, వెంకటేశ్వర్లు, కెవి.నారాయణ, ఎండి ఆనంద్ బాబు, అలివేలమ్మ, నగేష్, గురుశేఖర్, నరసింహ, వెంకట రాముడు, ప్రభాకర్, విజయ మ్మ, కష్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి షష్ట్యబ్ది ఉత్సవాల సందర్భంగా

# గ్రామ,గ్రామాన శౌర్య జాగరణ యాత్ర





- ధర్మప్రసార్ రాష్ట్ర కన్వీనర్ అనంత విశ్వ ప్రసాద్

కర్నూలు ఆగస్ట్ 06 మనం న్యూస్: విశ్వ హిందూ పరిషత్ షష్ట్యబ్ది ఉత్సవాల సందర్భంగా హిందూసంఘటనను ,హిందువులలో ఐక్యతను పెంచడం కోసం కర్నూలు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానా విశ్వ హిందూ పరిషత్ యువ విభాగమైన ''బజరంగ్ దళ్'' ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ''శౌర్య జాగరణ యాత్ర'' పేరుతో రథయాత్ర నిర్వహిస్తామని సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 14 వరకు ఈ రథయాత్ర నిర్వహిస్తామని ,ఆదివారం ఉ. 11:00 గం.లకు విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కార్యాల యంలో జరిగిన జిల్లా సమావేశంలో తెలియజేశారు.అంతకు ముందు విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ మాట్లాడుతూ 1964 సం. పవిత్ర ''శ్రీ కష్ణజన్మాష్టమి'' రోజున ముంబైలోని చిన్మయి మిషన్ వారి సాందీపని ఆశ్రమంలో ఆవిర్భవించిన విశ్వ హిందూ పరిషత్ దినదిన ప్రవర్ధమానమై ప్రపంచ వ్యాప్తంగా 125 దేశాల్లో సమితులతో హిందూ సమాజానికి వచ్చే అన్ని సమస్యలను పరిష్కరిస్తూ లక్షలాది కార్యకర్తలతో అలరారే విశ్వ హిందూ పరిషత్ సెప్టెంబర్ 7/2023 నుండి షష్ట్యబ్ది(60 వసంతాలు) ఉత్సవాలు ప్రారంభిస్తున్న సందర్భంలో ''శౌర్య జాగరణ యాత్ర'' నగరంలోని 50 వార్డులలో మరియూ కోడుమూరు, గోనెగండ్ల, గూడూరు, సి.బెళగల్, వెల్దుర్తి, కష్ణగిరి, ఓర్వకల్లు, కల్లూరు, కర్నూలు మండలాల్లోని గ్రామ గ్రామాన రథయాత్ర కొనసాగుతుందని తెలియ జేశారు. కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడు తూ జిల్లాలో జిల్లాలో శౌర్య జాగరణ యాత్ర జరపడం కోసం ఒక స్వాగత సమితిని, రథయాత్ర కమిటీని ఈ సందర్భంగా ప్రకటించి ఆయా కార్య కర్తలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రథయాత్ర నిర్వహణ కోసం రూట్ మ్యాప్ తయారు చేశామని జిల్లా వ్యాప్తంగా సజావుగా రథ యాత్ర జరుపడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. ఈసందర్భంగా కొందరు కార్యకర్తలు నూతన బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ విభాగ్ కన్వీనర్ నీలి నరసింహ, జిల్లా కన్వీనర్ రాజేష్,కో కన్వీనర్ మహేష్ , జిల్లా సహ కార్యదర్శులు గోవింద రాజులు, శివప్రసాద్,జిల్లా కోశాధికారి అయోధ్య శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రసార – ప్రచార కన్వీనర్ రామకష్ణ, నగర ఉపాధ్య క్షులు కష్ణపరమాత్మ, కార్యదర్శి ఈపూరి నాగరాజు, బజరంగ్ దళ్ కన్వీనర్ భగీరథ దుర్గా వాహిని కన్వీనర్ సింధూర శ్రీవాణి, ప్రఖండ విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, కార్యకర్తలు గిరిబాబు, తరుణ్, జే.పీ.సింగ్, హరి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# అందుకే కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టాం

## - హార్దిక్ పాండ్యా

గయానా: వెస్టిండీస్‌తో రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తోందని ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు.తప్పని పరిస్థితుల్లో జట్టులో ఒక మార్పు చేయాల్సి వచ్చిందన్న హార్దిక్ పాండ్యా.. కుల్దీప్ యాదవ్ స్థానంలో రవి బిష్ణోయ్ జట్టులోకి వచ్చాడని తెలిపాడు. ప్రాక్టీస్ సెషన్‌లో కుల్దీప్ యాదవ్ గాయపడటంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని టాస్ సందర్భంగా స్పష్టం చేశాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలను కుంటున్నాం. పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. భారీ లక్ష్యాన్ని నిర్దేశిస్తాం. గత మ్యాచ్‌లో మేం ఘోర తప్పిదాలు ఏం చేయలేదు. గత మ్యాచ్ ఫలితం గురించి మేం చర్చించుకున్నాం. తప్పిదాల నుంచి పాఠం నేర్చుకొని ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం. ఈ లక్ష్యాలను 9, 10 ఓవర్లలో చేధించాల్సినవి. చేతిలో వికెట్లు ఉంటే ధాటిగా ఆడవచ్చు. కానీ గత మ్యాచ్‌లో వరుసగా వికెట్లు కోల్పోవడం మా పతనాన్ని శాసించింది. తప్పని పరిస్థితుల్లో జట్టులో ఓ మార్పు చేయాల్సి వచ్చింది. ప్రాక్టీస్‌లో కుల్దీప్ యాదవ్ గాయపడ్డాడు. అతని చేతికి బంతి బలంగా తాకింది. గాయం తీవ్రత ఎక్కువగా లేకున్నా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా అతనికి విశ్రాంతి ఇచ్చి రవి బిష్ణోయ్‌ను జట్టులోకి తీసుకున్నాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని వెస్టిండీస్ కెప్టెన్ రోవమ్న పోవెల్ తెలిపాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందన్న పావెల్.. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ బ్యాటింగ్‌కు మరింత సహకరిస్తుందన్నాడు. సమష్టిగా రాణిస్తే విజయం సాధించవచ్చని తెలిపాడు. ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నామని వెల్లడించాడు. భారత బ్యాటింగ్‌లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో యశస్వీ జైస్వాల్కు మరోసారి నిరాశే ఎదురైంది. తొలి టీ20లో ఓడిన టీమిండియా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. కుల్దీప్ యాదవ్ గాయంపై బీసీసీఐ కూడా ట్వీట్ చేసింది. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా అతని ఎడమ బొటన వేలికి బంతి బలంగా తాకిందని పేర్కొంది.

**తుది జట్లు:**

భారత్: ఇషాన్ కిషన్, శుభ్మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), సంజూ శాంసన్, అక్షర్ పటేల్, అర్ష్దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, ముకేష్ కుమార్, రవి బిష్ణోయ్

వెస్టిండీస్: బ్రాండన్ కింగ్, కైల్ మేయర్స్, జాన్సన్ చార్లెస్, నికోలస్ పూరన్(కీపర్), రోవ్మన్ పావెల్(కెప్టెన్), షిమ్రాన్ హెట్మైర్, రొమారియో షెఫర్డ్, జాసన్ హోల్డర్, అకీల్ హొస్సెన్, అల్జారీ జోసెఫ్, ఒబెడ్ మెక్కాయ్

# ఫ్చ్.. ప్రణయ్ పరాజయం!



సిడ్నీ: ఆస్ట్రేలియా ఓపెన్ 2023 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్లో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ తీవ్రంగా నిరాశపరిచాడు. చైనా షట్లర్ వాంగ్ హాంగ్ యాంగ్ చేతిలో పోరాడి ఓడాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రణయ్ 9-21, 23-21, 20-22 తేడాతో వాంగ్ హాంగ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. దీంతో వరుసగా రెండో బీడబ్ల్యూఎఫ్ టైటిల్ను నెగ్గే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. దాదాపు 90 నిమిషాల పాటు జరిగిన ఈ ఫైనల్ పోరులో ప్రణయ్ ఆఖరి క్షణం వరకు పోరాడాడు. తొలి సెట్లో చైనా షట్లర్ ఆధిపత్యం చెలాయించడంతో ప్రణయ్ కనీస పోటీ ఇవ్వలేక 9-21 తేడాతో ఓటమిపాలయ్యాడు. రెండో సెట్లో మాత్రం అసాధారణంగా పుంజుకున్న ప్రణయ్.. చైనా షట్లర్కు తన సత్తా చూపించాడు. హోరాహోరీగా సాగిన ఈ గేమ్లో చివరకు 23-21 తేడాతో ప్రణయ్ విజయం సాధించాడు. దాంతో నిర్ణయాత్మక సెట్ ఆడాల్సి రాగా.. ప్రణయ్ అదే జోరు కొనసాగించాడు. ఓ దశలో 19-17తో ఆధిక్యంలో నిలిచిన ప్రణయ్ విజయం సాధించేలా కనిపించాడు. కానీ వాంగ్ అద్వితీయంగా పుంజుకొని స్కోర్లను 20-20 సమం చేశాడు. ఇక్కడి నుంచి నువ్వా-నేనా అన్నట్లు ఇద్దరూ షట్లర్లు పోటీపడ్డారు. వరుసగా రెండు పాయింట్లను ఖాతాలో వేసుకున్న చైనా షట్లర్ 22-20తో గేమ్తో పాటు టైటిల్ను దక్కించుకున్నాడు. ఈ ఏడాది మేలో కౌలాలంపూర్ జరిగిన మాలేషియా మాస్టర్స్ సూపర్ 500 టోర్నీలో వాంగ్ హాంగ్ యంగ్ను ఓడించే ప్రణయ్ విజేతగా నిలిచాడు. కానీ ఈ సారి ఆ ఫలితాన్ని రిపీట్ చేయలేకపోయాడు. స్టార్ షట్లర్ పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్లు క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టారు. సింధు 12-21, 17- 21 తేడాతో అమెరికన్ షట్లర్ బెయివెన్ చేతిలో ఓడగా.. శ్రీకాంత్ 13-21, 8-21 తేడాతో భారత్కు చెందిన ప్రియాన్షు చేతిలో ఖంగుతిన్నాడు. పీవీ సింధు వైఫల్యం భారత బ్యాడ్మింటన్ వర్గాలు ఆందోళనకు గురి చేస్తోంది.జాగ్ చేతిలో సింధుకు ఇది ఐదో ఓటమి కావడం గమనార్హం. ఒలింపిక్స్కు ఇంకా ఏడాది సమయమే ఉండటం.. సింధు వరుసగా విఫలమవ్వడం ఆందోళన పరుస్తోంది.

# గిల్ ఫామ్‌పై ఫ్యాన్స్‌లో టెన్షన్..

### రెండో టీ20లో రెచ్చిపోతాడంటున్న మాజీ దిగ్గజం!



వెస్టిండీస్‌తో రెండో టీ20 ఆడేందుకు టీమిండియా రెడీ అవుతోంది. తొలి మ్యాచ్లో భారత్‌కు సరైన ఆరంభం దక్కలేదు. ఫ్యూచర్ స్టార్ అనుకున్న శుభ్మన్ గిల్ కూడా తేలి పోయాడు. ఈ మ్యాచ్‌లో 9 బంతులు ఎదుర్కొన్న అతను కేవలం 3 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ మ్యాచ్లో భారత్ నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో రెండో టీ20లో గిల్ రాణిస్తాడని మాజీ ఓపెనర్ ఆకాష్ చోప్రా అన్నాడు. గిల్తోపాటు సూర్యకుమార్ కూడా పరుగులు చేస్తాడన్నాడు. 'నా అంచనా ప్రకారం.. ఈ మ్యాచ్లో గిల్, సూర్య కలిసి 50పైగా పరుగులు చేస్తారు. గిల్ ఇప్పటి వరకు ఫైర్ అవ్వలేదు' అని చెప్పాడు. 'గిల్ కనుక నిలకడగా రాణిస్తే.. నెమ్మదిగా తను కూడా సీనియర్ ప్లేయర్ అయి పోతాడు. తను చాలా క్రికెట్ ఆడాడు. కాబట్టి కుర్రాడు అని పిలవడం లేదు. చాలా ట్యాలెంటెడ్ అని చెప్తాం. కానీ గిల్ నిలకడపై ఫోకస్ పెట్టాలి. తను ఆడే స్థానం.. దక్కుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రాణిం చాలి' అని చోప్రా చెప్పాడు. ఇక రెండో టీ20లో స్పిన్నర్లు కనీసం ఐదు వికెట్లు తీసుకుంటారని చోప్రా అభిప్రాయ పడ్డాడు. అలాగే రెండు టీమ్స్ కలిసి పవర్ ప్లేలో మూడు వికెట్లు కోల్పోయే అవకాశం ఉందన్నాడు. తొలి టీ20లో రెండు టీమ్స్ కూడా పవర్ ప్లేలోనే ఓపెనర్ల వికెట్లు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# చీరకట్టులో తమన్నా మెరుపులు..



హాట్ లుక్‌లోనైనా, చీరకట్టులోనైనా ఎవరినైనా ఇంప్రెస్ చేయాలంటే నా తర్వాతే ఎవరైనా అంటోంది మిల్కీ బ్యూటీ తమన్నా. నువ్ కావాలయ్యా అంటూ స్టైలిష్ హాట్ డ్యాన్స్‌తో కొన్ని రోజులుగా నెట్టింట టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది తమన్నా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే తమన్నా ఒక్క పోస్ట్ పెట్టిందంటే చాలు.. నెటిజన్లకు కంటి మీద కునుకు కష్టమే. హాట్ ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచే ఈ భామ తాజాగా ఎవరూ ఊహించని విధంగా సంప్రదాయ చీరకట్టులో మెరిసింది. తమన్నా కొల్లాంలోని ఓ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీరకట్టులో హాజరైంది. మేలిమి బంగారంలా ధగ ధగ మెరిసిపోతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడీ ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతు న్నాయి. ఈ భామ ప్రస్తుతం తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న జైలర్లో కీ రోల్ చేస్తోంది. ఇప్పటికే వివిధ భాషల్లో విడుదలైన కావాలా సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తూ.. మిలియన్ సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తమన్నా మరోవైపు మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్ పోషిస్తోన్న భోళా శంకర్‌లో ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. జైలర్ ఆగస్టు 10న విడుదల కానుండగా.. భోళా శంకర్ ఆగస్టు 11న రిలీజ్ కానుంది. తమన్నా ప్రస్తుతం జాన్ అబ్రహాంతో కలిసి నటిస్తోన్న వేద సినిమా షూటింగ్‌తో బిజీగా ఉంది.

# దుల్కర్ సల్మాన్ కింగ్ ఆఫ్ కోట ట్రైలర్ లోడింగ్..!




మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజీ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ పాన్ ఇండియా స్టార్ నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్టుల్లో ఒకటి కింగ్ ఆఫ్ కోట. అభిలాష్ జోషి డైరెక్షన్లో గ్యాంగ్స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన కింగ్ ఆఫ్ కోట ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌తోపాటు టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఇప్పుడిక ట్రైలర్ అప్డేట్ వచ్చేసింది. తాజాగా కింగ్ ఆఫ్ కోట ట్రైలర్ లోడింగ్.. బ్లాస్టింగ్‌కు రెడీనా.. ? అంటూ మేకర్స్ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అతి త్వరలోనే ట్రైలర్ రానుందని తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. రాజు రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు అనే సంభాషణలతో షురూ అయింది టీజర్. తమ భూమిని కాపాడే రాజు అతనొక్కడేనని ఆ ప్రజలు నమ్ముతున్నారు.. అంటూ టీజర్లో దుల్కర్ సల్మాన్ క్యారెక్టరైజేషన్ గురించి చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇటీవలే విడుదల చేసిన కింగ్ ఆఫ్ కోట మోషన్ పోస్టర్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. కింగ్ ఆఫ్ కోట చిత్రాన్ని వేఫరెర్ ఫిలిమ్స్-జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి షాన్ రెహ్మాన్, జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. కింగ్ ఆఫ్ కోటలో ప్రసన్న, ఐశ్వర్య లక్ష్మి, నైలా ఉషా, చెంబన్ వినోద్, గోకుల్ సురేశ్, షమ్మీ తిలకన్, శాంతి కృష్ణ, వడా చెన్నై శరన్, అనిఖా సురేంద్రన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో ఓనమ్ 2023 కానుకగా విడుదల కానుంది.

# విమర్శలపై మాజీ విశ్వ సుందరి స్పందన

మాజీ విశ్వ సుందరి, బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ సుస్మితా సేన్ సోషల్ మీడియాలో ప్రస్తుతం విపరీతమైన ట్రోలింగ్‌ను ఎదుర్కొంటోంది. 'గోల్ డిగ్గర్' అంటూ ఆమెను కొందరు నెటిజన్లు చాలా దారుణంగా విమర్శిస్తున్నారు. ఈ విమర్శలపై సుస్మితా సేన్ స్పందిస్తూ డబ్బు కోసం నేను ఎంతకైనా దిగజారతాను అంటూ కొందరు నన్ను విమర్శిస్తున్నారు. అయితే, ఇలాంటి విమర్శలను నేను పట్టించుకోను. నా దృష్టిలో అవమానాలను స్వీకరించడం అంటే అది అతి పెద్ద అవమానం. అందుకే నేను అవమానాలను స్వీకరించను. ఇతరుల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదు అనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. మనం సంతోషంగా బతకాలి, ఆ సంతోషం కోసం చేసే పనులు ఏవీ నా దృష్టిలో తప్పు కాదు. ప్రస్తుతం నేను సింగిల్ గానే ఉన్నాను అని సుస్మితా సేన్ చెప్పారు.

మనం సినిమా
manamcinema



# సీతారామం బ్యూటీ సౌత్‌లో బిజీ

### మరో భారీ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా ఫిక్స్..!

గతేడాది సీతారామంతో దక్షిణాది ప్రేక్షకులకు పరిచయమైన మృణాళ్ ఠాకూర్.. తొలి సినిమాతోనే తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంది. హిందీలో మృణాళ్‌కు పెద్దగా చెప్పుకునే రేంజ్‌లో రోల్స్ పడలేవి. కాస్తో కూస్తో పడ్డ రెండు, మూడు సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయాలుగా నిలిచాయి. దాంతో హిందీనాట ఆమె క్రేజ్ అంతంత మాత్రమే. అయితే ఏ మూహూర్తాన హను రాఘవపూడి మృణాళ్‌ను చూశాడో కానీ ఆమె దశ మాములుగా తిరగలేదు. తంతే బూరల బుట్టలో పడ్డట్లు ఒక్క సినిమాతో దక్షిణాదిన హాట్ ఫేవరైట్ అయిపోయింది. అప్పటికే తిరుగులేని క్రేజ్ ఉన్న రష్మిక సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నా.. ప్రేక్షకుల దృష్టి మాత్రం మృణాళ్‌పైనే పడింది. సీతామహలక్ష్మీ పాత్రను ఇప్పడప్పుడే మనవాళ్ళు మర్చిపోలేరు. ఈ సినిమా పుణ్యమా అని హాయ్ నాన్న సినిమాలో ఏకంగా నాని పక్కన నటించే చాన్స్ కొట్టేసింది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయిపోయింది. ఇక విజయ్-పరుశురామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్రేజీ లవ్‌స్టోరీలోనూ ఈ భామనే హీరోయిన్‌గా చేస్తుంది. రేపో మాపో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుంది. కాగా ఇప్పుడు ఈ తారకు సౌత్ నుంచి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. తమిళ సెన్సేషన్ శివ కార్తికేయన్ హీరోగా మురుగాదాస్ తీయబోయే సినిమాలో మృణాళ్ దాదాపుగా కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే కథా చర్చలు కూడా ముగిసాయట. ఇక షెడ్యూల్స్ గట్రా ప్లాన్ చేసుకుని అఫీషియల్ ప్రకటన ఇవ్వబోతున్నారట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.